# తెలుగువాణి

సంపుటి 29 సంచిక 109 ఆగష్టు 2018

*పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి*



లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయాం శ్రీరంగధామేశ్వరీం దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం ।

శ్రీమన్మంద కటాక్షలబ్ధవిభవత్ బ్రహ్మేంద్ర గంగాధరాం త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం ॥

# విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........................................................................................ 2

సెక్రెటరీ రిపోర్ట్ – సతీష్ వరదరాజ.................................................................................................. 3

## శీర్షికలు

సాయితో సాయి బా.ని.స. – త్యాగరాజు ఆత్రేయపురపు ........................................................................ 6

వైద్య జ్యోతిష్యం - పి.వి.ఎల్.కె. ప్రసాద్....................................................................................... 9

జగద్గురువులు – మధు మద్దాలి................................................................................................. 14

తెలుగు వ్యాకరణం – కట్టుపల్లి ప్రసాద్........................................................................................ 16

కవీ - నీ కల - మూర్తి చెన్నాప్రగడ............................................................................................ 23

అనర్థాలకు మూలం - అమరనాథ్ జగర్లపూడి................................................................................ 24

వెయ్యిరూపాయల నోటు – పెయ్యేటి రంగారావు ........................................................................... 26

ఖండ ఖండాంతరాలలో – పెయ్యేటి రంగారావు ............................................................................ 36

దేశభక్తుడు - పెయ్యేటి శ్రీదేవి................................................................................................ 37

అమ్మని నమ్మితి - మల్లికేశ్వర రావు కొంచాడ............................................................................. 42

దేశభాషలందు - స్నేహలత మురళి........................................................................................... 43

తెలుగు బాలవాహిని - విజయ గొల్లపూడి..................................................................................... 45

అక్షర జ్ఞానము - సత్యా వేదాంతం .......................................................................................... 46

సంగీతమే - ఉషా శ్రీదేవి....................................................................................................... 48

**Telugu Association Inc.**
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

వాహిని ప్రియపాఠకులందరికీ భారత స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. మనమందరము ఎల్లలు దాటి, సప్తసముద్రాలు దాటి ఆస్ట్రేలియా గడ్డపై అడుగిడినాము. భారతమాతకను ఎన్నటికీ మరువజాలము.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, పండుగలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నాము. భారతీయ ప్రార్ధనా గీతం వందేమాతరం, జాతీయగీతం జనగణమన మన సభలలో మనమంతా ఆలపించే ప్రయత్నం చేద్దామా. భావితరం కూడా మనతో కలిసి గళమెత్తుతారు కదా.

ఆధ్యాత్మికంగా పలు కార్యక్రమాలు చెప్పాలంటే షిర్డీ సాయిబాబా శతాబ్ది చిత్రయాత్ర, లలితా సహస్రనామ పారాయణ, భజనలు అందరూ కలిసి కార్యక్రమాలలో చేయూతనందించుకుంటూ ఆనందంగా ముందుకు సాగుతున్నారు. ఈ ఆగష్టు నెలతో శ్రావణమాసంలోకి అడుగిడుతున్నాము. మహిళలంతా భక్తి, శ్రద్ధలతో జరుపుకునే శ్రీ వరలక్ష్మీ వ్రతం ఈ నెల 24వ తేదీ, రాఖీ మరియు జంధ్యాల పౌర్ణిమ 26వ తేదీ గమనించగలరు.

మన తెలుగు భాష సులభతరంగా, వ్యావహారికంగా మాట్లాడుకోవడానికి విశేష కృషి చేసిన శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారి జయంతి ఆగష్టు 29 వ తేదీ సందర్భంగా వారి మునిమనుమరాలు శ్రీమతి స్నేహలత మురళి గారు ప్రత్యేకంగా మన వాహిని పత్రికకు వ్యాసం అందిస్తున్నారు.

మన వాహిని లో కథలను అందిస్తున్న శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారు మరియు రమణీయమైన చిత్రాలను అందిస్తున్న చిన్నారి ప్రణవి కెనడా వారి తెలుగుతల్లి పోటీలలో బహుమతులు పొందారు. వారికి అభినందనలు.

ఆగష్టు నెల వాహినీ సంచిక మిమ్మల్ని అందరినీ విజ్ఞానాన్ని, సాహిత్య సంపదను పెంచుతూ మిమ్మల్ని అందరినీ ఆనందతరంగాలలో ఓలలాడించగలదని భావిస్తూ

భారతమాతకు జేజేలు, జైహింద్.

ఇట్లు

మీ శ్రేయోభిలాషి,

విజయమాధవి గొల్లపూడి

0438293687

vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: గోపాల్ గట్టిగంటి
0433 333 585


సెక్రెటరీ: సతీష్ వరదరాజులు
0408 469 758


ట్రేసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666


కమిటీ మెంబర్: మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: కేశవ ప్రతి
0433 176 082

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారథి మోటమఱ్ఱి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the July edition of the Secretary's Report.

July is start of 2nd half of the year and start of the new financial year, and for most of us it's time to prepare and file individual income tax returns. EC is working towards finalising the STA accounts for auditing. I am happy to share that our STA life member, Mr. Siva Shankar Peddibhotla, has been elected as a President and Mrs Vani Motamarri has been elected as a General Secretary for one of our umbrella association FTAA. It is a very proud movement for STA to have representation in both umbrella associations, FTAA and UIA. We wish them all the best in FTAA and UIA, and we are sure that they will convey our STA voice and contribute to our community.

**YouTube Video Links - 25th Year Ugadi Samburalu**

| | |
|---|---|
| https://www.youtube.com/watch?v=bbElZooAFDc&t=22s | Part1 |
| https://www.youtube.com/watch?v=qgtCGkBCuBw | Part2 |
| https://www.youtube.com/watch?v=u8pFPRk-uKE | Part3 |
| https://www.youtube.com/watch?v=1ujM8BbaQXI | Part4 |
| https://www.youtube.com/watch?v=IwcbIghUABk | Part5 |

**Upcoming Events**

**Lord Vinayaka Idol making event**

Date: 09/09/2018; time: 10am to 12 noon (Sunday)

**Venues:**

Eastwood Public School,

Strathfield South Public School,

Darcy Road Public School,

Quakers Hill Public School.

**Event with Jonnavithula Ramalingeswara Rao** garu

Date: 18/09/2018; time: 6:00pm to 10:00pm (Tuesday)

Venue: **Marsden High School**; 22a Winbourne St, West Ryde, NSW, 2114

2018 – AGM
Pencilled in to be held in Sep’2018, Venue: TBA,

**Deepavali 2018**

Pencilled in for 10/11/2018 – New Committee to review and confirm

Best Regards,

Sateesh Babu Varada Raju

Secretary, Sydney Telugu Association Inc.

❖❖❖❖❖

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు**

**పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

Belhaven Manor
a function lounge
82 Station Street,
Wentworthville-2145
Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683
e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au

❖❖❖❖❖

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.


❖❖❖❖❖




❖❖❖❖❖

# సాయితో సాయిబానిస అనుభవాలు - 4

**అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్**



బాబా నా నుండి పాదుకలను స్వీకరించుట

ఈ సంఘటన వేసవికాలం ఏప్రిల్, 1990 ఒక శనివారం సాయంత్రం జరిగింది. ఈ అనుభవం నా మూడవ అనుభవంలో చెప్పిన గుడి వద్దనే జరిగింది. సాయితో జరిగిన నా మొదటి అనుభవంతో నా మనసంతా నిండిపోయి ఉంది. నా మధురానుభూతులను యెప్పటికీ శాస్వతంగా ఉంచుకోవడానికి నేనేదయినా చేయగలనా అని వేపచెట్టు కింద నిలబడి ఆలోచించ సాగాను. పాలరాతితో పాదుకలు చేయించి వేపచెట్టు కింద ప్రతిష్టిస్తే తగినట్లుగా ఉంటుందని భావించాను.

అదే సమయంలో ఆంజనేయస్వామి గుడిలో ఉన్న పూజారి బయటకు వచ్చి వేప చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ నాదగ్గరకు వచ్చాడు. ఆయన నా ప్రక్కన నిలబడి నాతో మాట్లాడుతూ ఒక విచిత్రమైన కోరికను కోరాడు, ఆ కోరిక ఆయన మాటలలో మీకు చెబుతున్నా "అయ్యా, వచ్చే వేసవికాలం చాలా ఉగ్రంగా ఉంటుంది, ప్రతీ రోజూ నేను కాళ్ళకు చెప్పులు లేకుండా గుడికి రావాల్సి వస్తోంది. అందుచేత దయచేసి మీరు నాకొక జత తోలుచెప్పులు దానంగా ఇవ్వమని కోరుతున్నాను. " అని అడిగారు. నేను చాలా ఆశ్చర్యపోయాను. నేను సాయినాధులవారి జ్ఞాపకంగా ఈ వేపచెట్టు కింద పాలరాతి పాదుకలు ప్రతిష్ఠించడానికి ఆలోచించుచుండగా బాబా ఈ పూజారి రూపంలో నా నుండి తన పాదాలకు ధరించడానికి తోలు చెప్పులు కోరడము నా మనసులోని కోరికను తీర్చడానికే అని భావించాను. సాధారణంగా చెప్పులజత దానాన్ని యెవరూ స్వీకరించరు. కాని సాయినాధులవారు తాను తన భక్తులకు విధేయ సేవకుడనని సచ్చరిత్రలో చెప్పి యున్నారు. తన భక్తుల మనసులోని కోరికను తీర్చడానికి సదా

సిద్ధముగా ఉంటానని చెప్పారు. ఈ ఆలోచనలతో సాయినాధులవారే పాలరాతి పాదుకలకు బదులుగా తాను ధరించడానికి తోలుచెప్పులు అడుగుతున్నారని గ్రహించాను. అదే సమయంలో ఆయన కోరిన మరొక కోరిక కూడా నన్ను ఆశ్చర్యములో ముంచివేసింది. తాను తన యింటిలో వంట చేసుకోవడానికి ఇబ్బందిగా ఉన్నదని తనకొక కిరోసిన్ స్టవ్ కొని పెట్టమని కోరారు. ఆ గుడి పూజారి కిరోసిన్ స్టవ్ కోరడము ద్వారకామాయిలోని ధుని ఉండటము గుర్తు చేసింది. నేను ఈ రెండు కోరికలను తీర్చగలనని మాట ఇచ్చి ఆ మరుసటి శనివారమునాడు నూతన తోలు చెప్పులను దుకాణమునుండి కొని, తలపై పెట్టుకుని గుడికి వచ్చి పూజారిగారి పాదాలకు తొడిగాను. నేను తెచ్చిన కిరోసిన్ స్టవ్ వారి ఇంటికి తీసుకుని వెళ్ళి వారికి ఇచ్చాను. ఆ సమయంలో బాబా గారు నా నుండి పాదుకలు, ధుని స్వీకరించిన అనుభూతిని పొందాను. వారి ఆశీర్వచనాలు పొందాను.

**జై సాయిరామ్**

❖❖❖❖❖

## వాహిని విజేతలు

**ఈ నెల వాహిని మాసపత్రిక విజేతలు:**

**శ్రీ మధు మద్దాలి సిడ్నీ**

**శ్రీ కట్టుపల్లి ప్రసాద్ హైద్రాబాద్**

**విజేతలకు e-book బహుమతిగా పంపబడుతుంది.**

**సెప్టెంబర్ నెల సంచికకు రచనలు పంపినవారిలో ఇద్దర్ని లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి e-book బహుమతిగా అందచేయబడుతుంది.**

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖

## పాఠకుల స్పందన

వాహిని సంపాదకులకు

నమస్కారం.  ఎంతో శ్రమించి సర్వాంగసుందరంగా మీరు రూపొందించిన వాహిని జూలై సంచిక మా కన్నుల ముందు నిలిచి చక్కటి విందు చేసింది.  ఈ నెల విజేతగా నన్ను ఎంపిక చేసి చక్కని ఇ పుస్తకాన్ని అందించినందుకు మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నెల సంచికలో అన్ని అంశాలు చాలా బాగున్నాయి.

ముందుగా త్రిమూర్తిస్వరూపుడు, త్రిగుణాత్మకుడు అయిన దత్తాత్రేయుని ముఖచిత్రం తోనే పాఠకులను ఆకట్టుకున్నారు. చిరంజీవి ప్రణవి చిత్రం చూస్తే చిన్న బాలిక వేసిన చిత్రంలా అనిపించలేదు.  ఎవరో బాగా పెద్ద ప్రొఫెషనల్ ఆర్టిస్ట్ గీసిన పెయింటింగ్ అనిపించింది.  ఆ చిన్నారికి నా శుభాశీస్సులు.

పెయ్యేటి శ్రీదేవి గారి కథ 'కాలం దాటిపోయిన కథ'లో  పాపం, మొగుడు మహారాజు గారి నిర్లక్ష్యం వల్ల వాసంతికి తానెక్క వలసిన రైలు ఒక జీవితకాలం లేటు అయింది.  కథ ముగింపు చదివేసరికి ఉసూరుమంటుంది.

తులసిమొక్క లేని హిందువు ఇల్లు వుండదని నేననుకుంటున్నాను.  ఆ తులసి యొక్క ప్రాధాన్యత గురించి విజయ గొల్లపూడి గారు మనసుకు హత్తుకునేలా వివరించారు.  అసురుడైన జలంధరుని భార్య అయిన తులసీ వృత్తాంతం చాలా మందికి తెలియదు.


విజయగారు ఉపయుక్తమైన వ్యాసాన్ని అందించారు.  ఒక శ్లోకం ఇచ్చి దాని అర్థం కూడా వివరించడం వలన పిల్లలలోను, పెద్దలలోను కూడా భక్తితత్వం పెరుగుతుంది.  ఈ కాలంలో అది చాలా అవసరం కదా?  అలాగే ప్రతిసంచికలోను ఒక తెలుగు పద్యం ఇచ్చి దాని ప్రతిపదార్థం, తాత్పర్యం కూడా ఇస్తే బాగుంటుందని నా సూచన.

నర్తనశాల చిత్రంలో గాని, మాయాబజార్ చిత్రంలో గాని ఎస్.వి.రంగారావు గారు ఆ యా సినిమాల ద్వితీయార్థం దాకా రారు.  అయినా అన్ని పాత్రలను డామినేట్ చేసారు.  అటువంటి విలక్షణ నటుడాయన.  ఆ రోజుల్లోనే జకార్తా ఫిలిం ఫెస్టివల్ లో నర్తనశాల లోని వారి నటనకు వారికి ఉత్తమనటుడి పురస్కారం లభించడం చాలా గొప్ప.  మీ ఆగస్ట్ సంచిక కోసం ఎదురు చూస్తూ,

భవదీయుడు,

పెయ్యేటి రంగారావు.

హైదరాబాద్.







ఓం శ్రీమహాగణపతి

గురుఃబ్రహ్మా గురువిష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీగురవే నమః ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం ॥

ఆదిత్యాయచ, సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# మెడికల్ ఆస్ట్రాలజి (వైద్య జ్యోతిష్యం)

(గత సంచిక తరువాయి)

క్రిందటి సంచికలో వృశ్చిక లగ్నం / రాశి, ధనుర్లగ్నం / రాశి, మకర లగ్నం / రాశి వారికి జీవితంలో వచ్చు వ్యాధులు, రాహు / కేతు గ్రహములు ఇచ్చు వ్యాధులు మరియు శని, రాహువు / కేతువు గ్రహములకు శాంతి విధానం వ్రాసాను. (9 గ్రహములు ఇచ్చు వ్యాధులు, శాంతి విధానం పూర్తి అయినది)

ఈ సంచికలో కుంభ లగ్నం / కుంభ రాశి, మీన లగ్నం / మీన రాశి వార్లకు వచ్చు వ్యాధులు తెలుపుచున్నాను మరియు సూర్యోపాసన విధిని తెల్పుచున్నాను.

## 11. కుంభరాశి / కుంభలగ్నం (మేషాత్ 11వ భావం – అధిపతి శని వాయుతత్త్వ రాశి)

**ఈ కుంభరాశి / కుంభలగ్నంలో జన్మించిన వారికి సాధారణంగా వచ్చు వ్యాధులు:-**

ఊపిరి బాధలు, గాయాలు, గ్యాస్ బాధలు, శ్వాసవ్యాధులు, అంటురోగాలు, నరాల బలహీనత, కిడ్నీలు, రక్తము (Blood disorders), గుండె సరిగా పనిచేయకపోవుట, కంటి సంబంధ వ్యాధులు, చర్మ రోగములు.

**కుంభరాశి స్థిరరాశి :** స్థిరరాశి అయినందున గుండె, గొంతు, జననేంద్రియాలు, బ్లాడర్ (bladder) వెన్నెముక తదితర కీలక సంబంధ రోగములు.

**అవయవములు :** కాళ్ళ పిక్కలు, చీలమండ, గ్రంథులు, అధిక బరువు రాకుండా జాగ్రత్తపడవలెను.

## 12. మీనరాశి / మీనలగ్నం (మేషాత్ 12వ భావం - అధిపతి గురుడు జలతత్త్వ రాశి)

**అధిపతి గురుడు. సంతానం, ఫైనాన్స్‌పై కారకుడు.**

**మీనం జలతత్త్వం. ద్వి స్వభావ రాశి.**

**అవయవములు :** పాదాలు, ఊపిరితిత్తులు, గ్రంథులు

**ఈ మీనరాశి / మీనలగ్నంలో జన్మించిన వారికి సాధారణంగా వచ్చు వ్యాధులు :-**

మత్తు, జలుబు, గ్యాస్, మతిమరుపు, కడుపు బాధలు, రక్త సంబంధ, థైరాయిడ్ మొ॥. జలతత్త్వ రాశి అయినందువల్ల స్త్రీలకు ఋతువ్యాధులు, మూత్రరోగాలు, సుఖరోగాలు, కఫ వ్యాధులు, ద్విస్వభావ రాశి వల్ల ఊపిరితిత్తులు, నరాలు, కరచరణాది అవయవ సంబంధ లివర్, పాదాలు, బౌల్స్ (bowels) సంబంధ, పాదముల ఎదుగుదల సరిగా లేకపోవుట, మత్తు పదార్థములు సేవించుట వలన ప్రమాదములు, అంటువ్యాధులు మొదలగునవి.

రాశులకు / లగ్నములకు శరీర భాగములకును రోగములకును సంబంధమున్నదని ఈ క్రింది పరిశీలన వలన స్పష్టమగును. (ఎవరి జాతకము వారే చూచుకొని, అనుభవం తెల్సుకోవచ్చును.) ప్రత్యేకించి నవగ్రహములలో రవి, కుజ, శని, రాహు, కేతు స్వతహా పాపగ్రహములు. ఈ గ్రహములు వుండు రాశులపై అనారోగ్య ప్రభావం 100% ఉండును.

1. ఏ రాశి యందు రవి యుండునో ఆ అవయమునకు ఉష్ణాదిక్యము వలన దోషములు కల్గును.
2. కుజుడు వున్న రాశికి సంబంధించిన అవయమునకు దెబ్బలుగాని, అగ్ని ప్రమాదములుగాని, కురుపులుగాని కల్గును.
3. ఏ రాశులందు పై 5 పాప గ్రహములుండునో ఆ రాశుల అవయవ సంబంధ దోషములుండును. ఆ రాశుల నుండి సప్తమ దృష్టితో చూచెడి రాశుల అవయన సంబంధ దోషములు కల్గును. ప్రతివారు వారి జాతక చక్రముతో పరిశీలించుకోగలరు.

**గమనిక : ముఖ్యముగా శాంతి విధానము చేయునపుడు, దానితోపాటు వైద్యుని సంప్రదించి వారి సలహా ప్రకారం మందులు కూడా తీసుకోవలెను.**





# సూర్యోపాసనము

ప్రస్తుతము నేను వ్రాసిన "మెడికల్ ఆస్ట్రాలజీ" (వైద్య జ్యోతిష్యము) లో శాంతి విధానము అతి ముఖ్యమైనది. దీనిలో ఏ రోగమునకు ఏ దేవుని ఆరాధించవలెను అను దానిలో ప్రత్యేకించి ప్రతివారు కోరుకొనేది మంచి ఆరోగ్యము, ఐశ్వర్యము వీటిని పొందుటకు ఆరోగ్యప్రదాత, ప్రత్యక్ష దర్శన దైవము అయిన శ్రీ సూర్యభగవానుని ఆరాధన అతి పవిత్రము, సనాతనము అయినది. **"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్"**అను విధి ననుసరించియు, ప్రతి ప్రాణికి ఆరోగ్యప్రదాత సూర్యభగవానుడే గాన, సూర్యోపాసనము వలన ఆరోగ్యము కల్గును. దీనికి ప్రమాణము శ్రీ వాల్మీకి రామాయణం యుద్ధకాండలో శ్రీరామ రావణ యుద్ధమును చూడవలయునను కుతూహలము గల దేవతలతో కలిసి భగవత్ స్వరూపుడును, సర్వము నెరింగిన వాడును అగు అగస్త్య మహర్షి వచ్చెను. శ్రీరామచంద్ర భగవానుడు యుద్ధమున అలసటనొంది, మరల యుద్ధమునకు వచ్చియున్న రావణుని గాంచి చింతనొంది వున్న రాముని గాంచిన అగస్త్య మహర్షి రాముని చెంతకు వచ్చి యిట్లు పలికెను.

**అగస్త్య ఉవాచ :**

**రామరామ మహాబాహో శృణుగుహ్యం సనాతనమ్**
**యేన సర్వానరీన్ వత్స సమరే విజయిష్యసి**
**ఆదిత్య హృదయం పుణ్యం సర్వ శత్రు వినాశనమ్**
**జయావహం జపే నిత్య మక్షయం పరమ్ శుభమ్**
**సర్వమంగళ మాంగళ్యం సర్వపాప ప్రణాశనమ్**
**చిన్తా శోక ప్రశమన మాయుర్వర్ధన ముత్తమమ్**

**తాత్పర్యం :** రామా! రామా! మహాబాహుడా! వత్సా! దేనిచేత యుద్ధము నందు శత్రువుల నందరిని జయింపగలవో అట్టి పరమ రహస్యంబును, వేదమువలె నిత్యమును పవిత్రమైనదియును, శత్రువులనందరిని నశింపజేయునదియు, జయమును కలుగుజేయునదియును, నాశనముట లేని ఫలమును ఇచ్చునదియును, పరమ పావనమైనదియును, సకల పాపములను హరించునదియును, శ్రేష్ఠమైనదియునగు ఆదిత్య హృదయమనెడి స్తోత్రమును నీకుపదేశించెదను వినుము. ఎల్లప్పుడూ జపించవలయును.



అగస్త్య మహర్షి ఉపదేశించిన ఆదిత్య హృదయం పఠించుటచే శ్రీరాముడు రావణునిపై విజయము సాధించెను.

ఇంకను శ్రీకృష్ణ భగవానుని పుత్రుడగు సాంబుడు చేసిన సూర్యోపాసనచే కుష్ఠురోగము నుండి విముక్తుడయ్యెను.

ఈ సూర్యోపాసనచే పాపనాశనము, మానసిక విచారములు, అనారోగ్య బాధలు సర్వము తొలుగ గలవు. ఆదిత్యుడు సర్వ భువనములకు అధిపతి. దేవాసుర మనుష్యాది సర్వప్రాణులకు ప్రాణప్రదాత.

భారతమున అరణ్య పర్వమున పాండవులు అరణ్యవాసములో వున్నప్పుడు ధర్మరాజు సూర్యోపాసన మొనర్చి, అక్షయపాత్రను బొంది, తన పరివారాదులకు అరణ్యమున పోషించినట్లు భారతమున అరణ్యపర్వమున గాథ కలదు.

పై వాటి వలన తేలిన సారాంశమేమనగా సూర్యోపాసనము వలన, శత్రు సంహారము, పాపనాశనము, ఆయురారోగ్య సంపదలను పొందడము, పరిజనాదులను పోషించడము మొదలైన సర్వ కోరికలు పొందవీలున్నదని బోధపడక మానదు. "ఉపాసన అనగా సేవ" యని యర్థము. ఓ సూర్యభగవానుడా నీ యుపాసనము చేత యే మానవుడైతే గలడో, ఆ మానవుడు "నహన్యతే" రోగాది బాధల చేత బాధింపబడడు. అనగా నిన్ను ఉపాసించిన వారికి రోగబాధలుండవు. "నజీయతే" విరోధుల చేత పరాభవింపబడడు. అనగా శత్రువుల బాధలుండవు. సూర్యోపాసనముచే శత్రునాశనము కాగలదని వాల్మీకి రామాయణమే నిదర్శనము. సూర్య భగవానుడు సాక్షాత్తుగా శ్రీమన్నారాయణుని ప్రతిరూపము. కనుక ఆయనను "సూర్యనారాయణుడు" అని అందురు. సృష్టితో ప్రత్యక్షముగా కనబడే దైవం సూర్యభగవానుడే. కనుకనే నిత్యము పూజింపదగిన పంచాయతన పూజా విధానములో (ఆదిత్య, అంబికా, గణనాథ, మహేశ్వర, మహావిష్ణువులు) మొదటి స్థానము ఆదిత్యునితో మొదలవును. అందుకే ఉదయ సంధ్యలో సూర్యునకు అర్ఘ్యం ఇవ్వవలెను. సూర్య భగవానుడు నమస్కార ప్రియుడు. ఆయనకు అర్ఘ్యం యిచ్చి నమస్కరించినచో అతిసులువుగా ప్రసన్నుడగును. సకాలమున సంధ్యావందనము చేసినవారు సూర్య నారాయణమూర్తి అనుగ్రహము బడయగలరు, కాని నేటి దౌర్భాగ్యస్థితికి సూర్యోదయ కాలమున సుఖముగా నిద్రించుట గదా నేర్చినారు.

**"బ్రాహ్మీ ముహూర్తే యానిద్రాసాపుణ్యక్షయ కారిణే"** అని శాస్త్ర వచనము. అనగా బ్రాహ్మీముహూర్తములో నిదురించదగదనియు, నిదురించినచో పూర్వపుణ్యము సమూల నాశనము అగునని వచించి యుండ బ్రాహ్మీముహూర్తమున లేవరు. అనంతరమైన రౌద్రీ ముహూర్తమున నిదురింతురు. తర్వాత వచ్చు సూర్యోదయ కాలమున నిదుర లేవరు. ఇంక వీరికి ఆరోగ్యము, ఐశ్వర్యము, సుఖసంతోషములుండవలయుననిన యెట్లు సూర్యభగవానుడు అనుగ్రహించగలడు. సూర్యోదయ కాలమున, సూర్యాస్తమయ కాలమున నిదిరించువారు పంచమహాపాతకులలో నొకరని వేదమున గలదు అని శాస్త్రమున వచింపబడియున్నది. మన అందరికి (విశ్వ ప్రపంచమునకు వెలుగు ప్రదాత) వెలుగును ప్రసాదించు దైవం. **ఆయనకు నమస్కారము చేయనిచో మనము కన్నులున్న గ్రుడ్డివాళ్ళము.** సూర్యభగవానుడు / చంద్ర భగవానుడు ఇద్దరు కూడా కర్మసాక్షులు. మనము చేయు ప్రతికార్యమునకు వారు సాక్షీభూతులు. వారికి ప్రతినిత్యము నమస్కారము చేసి, అర్ఘ్యమిచ్చి ఋణము తీర్చుకొనెదము. సకాలములో చేసిన ఉపాసనమే ఫలించును గాని, వేరుగా దీని భావన సకాలములో భుజించిన యాహారము ఆరోగ్యము బలమును చేకూర్చునుగాని కాలము తప్పించి భుజించిన తిండి, అనారోగ్యహేతువని ప్రత్యక్ష నిదర్శనము కదా!"

నేటి ప్రస్తుత కాలక్రమంలో అధర్మము రాజ్యము ఏలుచున్నది. ప్రతి ఇంట ఎన్నో మార్పులు వచ్చాయి. పరిస్థితులు మారాయి. గౌరవమర్యాదలు, పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించుట లేదు. మన సంస్కృతి గురించి టి.వి.లో చెబితేగాని, చూపిస్తేకాని తెలుసుకునే అవసరం అవకాశం నేటి తరాలకు లేకుండా పోయింది. ప్రస్తుత పరిస్థితులలో దైవారాధన పిల్లలకు, పెద్దలకు అందరికి ఎంత అవసరం. క్రమం తప్పకుండా దైవారాధన చేసే వారిలో చైతన్యం, బుద్ధి వికసిస్తుంది. ధర్మబుద్ధి అలవడుతుంది. మంచి ఆరోగ్యం కల్గుతుంది. క్రమశిక్షణ అలవాటు అవుతుంది. కాబట్టి పాఠకులు దీన్ని చదివాక మన సంస్కృతి మీద ఏ మాత్రం అభిమానం పెరిగినా నా ఈ ప్రయత్నం సఫలమైందని మనసారా భావిస్తాను.

Rainbow Dental Practice
Shop 5 / 7 Murray Rose Ave, Sydney Olympic Park
info@rainbowdental.com.au 02 8021 5285
www.rainbowdental.com.au
Dr. Shalini Sunkara
GAP Free Check Up & Clean
Open 7days

చివరిగా ప్రస్తుతం మనిషి అనుభవించేవి, జరుగుతున్నవి, జరుగబోయేవి కేవలం ఆ పరమేశ్వరుని కృపవలన అని మనం నిరంతరము గుర్తుంచుకోవాలి.

వచ్చే సంచికలో నవగ్రహ దోషములకు పఠించవలసిన స్తోత్రములు, ధ్యాన శ్లోకాలు వ్రాయగలను.

**ఓం తత్సత్ సర్వేజనా సుఖినోభవంతు**

ఈ పై విషయములు వ్రాయుటకు నాకు అవకాశం యిచ్చిన తెలుగు అసోసియేషన్ (సిడ్నీ) (ఆస్ట్రేలియా) వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.




రచయిత :
**పి.వి.యల్.కె.ప్రసాద్,**
జ్యోతిష్యరత్న,
అయోధ్యానగర్ - 20-3/1-34,
గాంధీనగర్ (పి.ఓ.)
విజయవాడ - 520 003.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము,
ఇండియా.

Email : prasadastrologer.pp43@gmail.com
Cell: No. +61 9000909146


విజయవాడ,
11/07/2018

❖❖❖❖❖






❖❖❖❖❖

# జగద్గురువులు

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకనం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

**- శ్రీ మధు మద్దాలి, సిడ్నీ**

శంకరులు గురు శాసనమును శిరసావహించి కాసి పట్టణమును చేరాను అక్కడ గంగాస్నానము విశ్వేశ్వర దర్శనం అందరికీ పండితులకు ప్రతిదినము సులభముగా బోధించుచుండెను. విద్వాంసులు శంకరుల అపార అసాధారణ మేధాసంపత్తికి ఆశ్చర్యపడి సాక్షాత్తు ఈ కాలడి శంకరుడు కైలాస శంకరుడే అవతారమేనని తలంచిరి. శంకరుల దర్శనార్థం ఎందరో భక్తులు రా సాగిరి. ఒకరోజున మంచి రూపవంతుడు తేజస్వి ఒక బ్రాహ్మణ బాలుడు వచ్చి శంకరులకు సాష్టాంగ నమస్కారాలు ఆచరించెను. శంకరుడు "**నీవెవరవు?**" అని అడుగగా, "**నేను బ్రాహ్మణ బాలుడును, నా తండ్రి విమల్లుడు అనే పండితుడు కావేరీ తీరమున చోళదేశం మా నివాస స్థలము నాకుచిన్నతనమునుండి విషయములయందు ఆసక్తి లేదు వైరాగ్యము మీద ఆసక్తి , బ్రహ్మవిద్య బోధించగల గురువు కోసం వెతుకుతుంటే కాశీలో అటువంటి మహా వ్యక్తి మీరు ఉన్నారని తెలుసుకుని వచ్చాను నన్ను మీరు అనుగ్రహించిన గుణదోష విమర్శ చేయక నన్ను కటాక్షించండి**" అని వేడుకొనెను.

ఆ బాలుని పలుకులు విని ఇక పరీక్షించ అవసరం లేదని నిర్ణయించి అతనికి సన్యాసదీక్ష ఇచ్చి "**సునందుడు**" అన్న యోగపట్టనామమును ప్రసాదించిరి. శంకరులవారు ప్రయాగ క్షేత్రంలో సంచరిస్తున్న సమయంలో ఒక వృక్షం కింద కుష్టు రోగి ని చూసి చూసేను అతడు ఒంటి పుల్లతో దుర్భర వేదన అనుభవిస్తూ బ్రతుకుమీద ఆశ నశించి ఆత్మహత్యకు పాల్పడుతున్న సమయంలో శంకరులు జబ్బు నివారణ అయినట్లు కటాక్షించి పునర్జన్మ ప్రసాదించిన, "**ఉదంకుడు**" అని నామకరణం చేసి తన శిష్య కోటిలో చేర్చుకొనెను. వేదవ్యాసులవారు బదరికాశ్రమంలో బ్రహ్మసూత్రములు రచించినారు కాబట్టి వాటి భాష్య రచన కావించడానికి కూడా బదరికాశ్రమము తగిన ప్రదేశమని శ్రీ శంకరులు నిశ్చయించి శిష్యులతో ఆశ్రమమునకు వెళ్ళెను.

శ్రీ శంకరులు తమ పన్నెండవ ఏట బదరికాశ్రమం చేరుకొనెను. ప్రస్థానత్రయాది 18 భాష్యములను , 40 ప్రకరణ గ్రంధాలను 78 లఘు గ్రంథాలను రచించారు. శంకరులను సేవిస్తున్న శిష్యులలో అందరికంటే సునందకు విశేష గురుభక్తి కలదు. ఒకనాడు గంగ అవతలి ఒడ్డున ఉన్న సునందని శంకరుడు పిలవగా, గురువుని శీఘ్రముగా చేరాలి అన్న తలంపుతో నదిమీద నడవసాగాను. తన గురుభక్తికి పరవశించిన ఆ గంగమ్మ, ప్రతిఅడుగుకు పద్మమును ఊతగా అందించింది. ఆ క్షణం నుంచి అచంచలమైన గురుభక్తి కలిగిన సునందుడికి "**పద్మపాదుడు**" అని పేరు వచ్చింది.

అటుపిమ్మట వ్యాసులవారు శంకరులను పరీక్షించుటకై ఒక వృద్ధ బ్రాహ్మణ రూపంలో శంకరులను సమీపించి, సూత్రములకు నీకు అర్థం తెలిసిన వాడివైతే ఏదైనా ఒక సూత్రాన్ని చెప్పి దాని అర్థాన్ని వివరించు అని అడిగాను. శంకరుడు వినయపూర్వకంగా, "**అహంకారము నాకు లేదు ఏదైనా మీరు అడగండి దానికి అర్థం చెప్పడానికి ప్రయత్నిస్తాను**

**అని కోరెను**", వారి ఇరువురి వాదన ఎనిమిది రోజులు గడిచాయి శంకరులకు యదార్ధ విషయం తెలిసి ఆ బ్రాహ్మణునికి మ్రొక్కి మీరు సాక్షాత్తు వ్యాసులవారని గ్రహించాను అని ప్రార్ధించగా వ్యాసులవారు నిజరూపంతో కనిపించగా శంకరులు సాష్టాంగ వందనములు అర్పించారు,వ్యాసులవారు సంతసించి నీవు భాష్యమును వ్రాసితివని తెలుసుకుని నిన్ను చూడవలెనని కోరికతో వచ్చాను అని అనిరి. అప్పుడు శంకరులు తన భాష్యాన్ని పరిశీలించి గుణదోష విచారణనున్నచో పరిశీలించి సవరించవలసిందిగా వారిని ప్రార్థించారు. శంకర మీ భాష్యములో తప్పులు ఉన్నచో మీ వాదన ఏ మాకు తెలిపేది అయినా నీవు సాక్షాత్తూ శంకరుడు వైదికమత ఉద్ధరణకి, లోక కళ్యాణము కొరకు అవతరించితివి. నీవు చేయవలసిన పనులు చాలా ఉన్నవి లోకమున దురాచారము చేయుచున్న వారిని జయించి చేయవలసియున్నది. పూర్వమీమాంసవాది అయిన కుమారిల భట్టును జయించమని మరియొక 16 ఏండ్ల ఆయుర్దాయం స్వీకరించమని చెప్పి అంతర్ధానమయ్యను. శ్రీ శంకరులవారు వ్యాసులవారి ఆనతి మేరకు దిగ్విజయం చేయసాగిరి.

**||శ్రీ శ్రియాంబ సమేత శ్రియానంద నాథ పర్యంతాం వందే గురు పరంపరాం||**

**జయ జయ శంకర హర హర శంకర**

**జయ జయ శంకర హర హర శంకర**

సశేషం......

❖❖❖❖❖

## విజ్ఞప్తి

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# తెలుగు వవ్యాకరణము (ఛందశ్శాస్త్రం)

## తెలుగు వ్యాకరణము

**శ్రీ ప్రసాద్ కట్టుపల్లి, హైద్రాబాద్**

**ఛందశ్శాస్త్రం,,,,. ,,,,,(5 వ భాగము)**



ఛందశ్శాస్త్రం,,5 వ భాగము..యతి భేదములు

2).స్వర ప్రదాన వళి,,,,,,,,,,,

సవర్ణదీర్ఘ సంధి,గుణ సంధి వంటి అచ్ సంధులందు పరపదాది అచ్చుకు యతి చెల్లుట స్వర ప్రదానవళి.

ఉదా..,,..

"అ"తుల గుణదామ భాను వం"శా"బ్ధి సోమ
"ఇ"న తనూభవ మిత్ర లం"కే"శ జైత్ర
"ఉ"రుగుణ కలాప శకలీకృ"తో"గ్రచాప
నాగ నిట్లు స్వర ప్రదాన వళు లొప్పు!

అ----వంశ+అబ్ది(వంశాబ్ధి ) అని విడదీసిన పర పదములోని "అ"కారానాకి

ఇ----లంక+ఈశ( లంకేశ) అని విడదీసిన పర పదములోని "ఇ"కారానికి

ఉ----కృత+ఉగ్ర ( కృతోగ్ర)అని విడదీసిన పర పదములోని "ఉ"కారానికీ యతి చెల్లింది.,ఇలా సంధి జరిగినప్పుడు పరపదము లో ఉన్న మొదటి అచ్చుకు సంబదించిన యతి గనుక ఇందు అచ్చే ప్రదానము గనుక ఇదిస్వర ప్రదాన వళి అయింది,

3)లుప్త విసర్గ వళులు...,,

ఇది విసర్గ సంధికి సంబందించిన యతి విశేషణము.....,,అస్ అంతములో ఉండె హ్రస్వమైన అకారము పరమైన ఎడల ఆరెండింటి స్థానములో ఓకారము ఆదేశముగా వచ్చును.

ఉదాహరణ ,,,,,

అంబుదశ్యామ తమ కింకరోహ మనగ(కింకరః+అహమ్)
యామినీ చర గర్వ తమోర్కయనగ (తమః+అర్క)
హరి సుతుండును నీవు నన్యోన్య మిత్ర (అన్యః+అన్య)
లయ ప్రవర్తింతు రనగ లక్ష్యంబులయ్యె

పై పాదములు పరిశీలించినచో
1."అ" అనే అక్షరానికి "రో"లో ఉండే "ఓ"కారం తోను,
2."యా" అనే అక్షరానికి "మో" లో,ఉండే "ఓ"కారంతోను.
3."హ" అనే అక్షరానికి "న్యో" ఉండే "ఓ"కారంతోను
యతి చెల్లింది.కావున ఇది లుప్త విసర్గవళి,విసర్గ లోపించు చున్నది కావున ఇది లుప్తవిసర్గవళి అయినది

4)వృద్ధివళి.........

అకారానికి ఏ ఐ లు పరమైనచో "ఐ "కారం  ఓ ఔ  లు పరమయినచో "ఔ" కారం ఆదేశముగా వస్తే అది వృద్దిసంధి

వృద్దిసంధి జరిగి నప్పుడు పర స్వరాలైన " ఏ.. ఓ"లకుగాని ఆదేశాలయిన ఐ,,,,ఔ లకుగాని యతి వేయవచ్చును.

ఇభభయ విదార సర్వలో"కై"క వీర
అఖిల భువన ప్రశస్త జి"త్తై"ణ హస్త
ఉదధీశ్రితవక్ష భ"క్తౌ"ఘ రక్ష
హత పరానీక నందప్ర"జౌ"క యనగ!

పై ఉదాహరణములో వరుసగా ఇ కారమునకు లోకైకలోని" కై"లోని లోక+ఏక పరపదములోని ఏకారంతోను

అ కారానికి జిత్తైణ లోని" త్తై "అనేదానిలో జిత్త+ఐణ పరపదములోని ఐ అనే అచ్చుకు

ఉ కారమునకు భక్తౌఘ లోని భక్త+ఓఘు  అనే పరపదములోని ఓ  అనే అచ్చుకు

హకారమునకు వజ్రౌక లోని "జౌ" అనేదానిలో వజ్ర+ఓక పర పదములోని ఓ అనే అచ్చుకు ఆదేశమయిన "ఔ" కారానికి

యతి చెల్లింది.వృద్ధులనబడే అక్షరాల యతి చెల్లింది కావున "వృద్ధివళి" అయినది

ఉదా...,,,,

",,,,,,,,..........,,,,,.......బి
డౌజా రవితేజ గుత్తియ ప్పలరాజా "

పై ఉదాహరణలో ,,( బిడ+ఓజా** బిడౌజా) ఔ అనేది ఆదేశంగా వచ్చి అది (గుత్తి+అప్పల**గుత్తియప్పల) అప్పల అనే పదమందలి
అ అక్షరముతో యతి చెల్లినది...కావున వృద్ధివళి అయినది,

5. ఋ వళి.,..,,....
రి రీ రె రే అనే అక్షరాలకు "ఋ"కారముతో యతి పొసగుటను ఋవళి అంటారు,అలాగే క కారము మొదలైన హల్లులతో ఋకారము(వట్రుసుడి) కూడి ఉన్నప్పటికీ(కృ గృ డృ టృ తృ నృ)రి రీ రె రే లతో యతి చెల్లుట ఈ యతి ప్రత్యేకత

ఉదాహరణ ,,,..,,.
"రతి వల్లభ జనక విని
ర్జిత కనక విలోచనాక్ష ఋగ్విజరాది"

పైన రెండవ పాదములో ని మొదటి అక్షరమైన "రి" కి యతి స్థానంలోని "ఋ" కి యతి చెల్లినది.

6.ఋత్వసంబంధవళులు..,...

ఋత్వవము అనగా "ఋ" అనే అక్షరము,దానితో సంబందించిన అక్షరాలతో యతి జరగటం ఋత్వసంబంద వళి అవుతుంది.

క మొదలైన హల్లుమీద నిలచిన ఋకారానికి(వట్రుసుడికి) (కృ.,,మృ,,,వృ.,నృ..) ఋ కారము తోను దీని మిత్రాక్షరాలైన ఇ ఈ ౠ ఎ ఏ లతోను యతి చెల్లును. అలాగే ఇ కారముతో కూడిన య హ అనే అక్షరాలకు యి యా య్ృ యె యే హి హీ హృ హ్యా హె హే లకు కూడ ఋ కారముతో యతి చెల్లు తుంది.

ఉదాహరణకు

"ఇనతనూభవుండు వృషదశ్వ సుతునేసె
ఋభునదీ సుతుండు కృష్ణునేసె
నేమి చెప్పునపుడు దృడశక్తి శల్యుండు
హీన బలుని చేసె వృష్టి కులుని "

పైన పద్యము గమనించినచో "ఇ.,వృ" "ఋ..కృ" "నే...,,దృ" "హీ.,,వృ" లకు(ఋ కారానికి ) యతి చెల్లినది, కావున ఇది ఋత్వసంబంద వళి అయినది.

7.ఋతుసామ్య వళులు ........

"ఋ "కారముతో సామ్యము కలిగి ఉన్నచో చాలు అనగా ఆ ఋకారముతో ఏహల్లు కూడినప్పటికీ అవి పరస్పరము చెల్లే యతులౌతాయి, హల్లాక్షరములకు పరస్పరమైత్రి అవసరంలేదు.

"వృష్టి వంశాబ్ది సోముడై పృధిని బట్టి
మృతుని గావిచె గంసుని గృష్ణుడనఁగ"

పై ఉదాహరణ పరిశీలించిన " వృ....,పృ". "మృ.,,,గృ " లకు యతి చెల్లినది.కేవలము ఋ కారముతో( వట్రుసుడి తో)ఏర్పడిన యతులు కావున ఇవి ఋత్వసామ్యవళులైనవి,,

ఇంతటితో స్వరయతులు  అనగా అచ్చుసంబంధిత యతులు,,,ఏఏ అచ్చుల మధ్య ఏఏ రూపాలలో యతి మైత్రి కలదో వాటి గురించి పూర్తి  విషయము మనము చర్చించటం జరిగినది ,,,,రేపటి నుండి వ్యంజన యతులు(హల్లులు)అనగా అక్షర మాల లోని ఏఏ హల్లుల మధ్య యతి మైత్రి ఏఏ రూపాలలో కుదురు తుందో తెలుసు కుందాము.,,,

2.వ్యంజనయతులు .........

 అక్షరమాలలోని "క" మొదలు "క్ష" వరకు గల అక్షరాలకు వ్యంజనములని, హల్లులని,ప్రాణులని పేర్లు కలవని మనకు తెలుసు ,వీటిలొ ఏ హల్లాక్షరముతో ఏఏ హల్లాక్షరాలకు యతి చెల్లుతుందో తెలియ చేయు విభాగమే ఈ వ్యంజనయతుల విభాగము .ఇవి మొత్తము 21 గా కలవని అప్ప కవిచే శలవీయబడినది,

1)ప్రాణివిరామము,.,.,,,,,.,

అచ్చులకు ప్రాణములు అనెడి నామకరణం కూడ కలదని మనకు తెలుసుహల్లులకు ప్రాణులు అనిపేరు.....,(ప్రాణములు,,,ప్రాణులు వ్యత్యాసము గమనించ గలరు) అయితే హల్లుకు యతి వేయునప్పుడు ఆ హల్లుకే కాక ఆ హల్లు పైనున్న అచ్చుకు కూడ యతి వేయటాన్ని ప్రాణి విరామము అంటారు.

అ,,,,ఆ.,,,ఐ,.,ఔ,,.ఒక విభాగము గను ఇ,,,,ఈ..,ఋ,,,,ౠ.,,,ఎ.,,,ఏ,,లను ఒక విభాగము గను
ఉ,,.,ఊ,,,ఒ.,,ఓ లను ఒక విభాగము గను మనము స్వరయతులందునే గుర్తించితిమి.

ఉదాహరణకు ఒక హల్లక్షరం ఇక్కడ నేను చూపెదను మిగిలినవి మీరు సాదన చేయ గలరు.

గ,,గా,,గై.,గౌ,,(అ...ఆ...ఐ...ఔ)
గి,,,గీ.,,గృ.,,గౄ,,గె..,గే (ఇ.,ఈ.,ఋ,,ౠ.,ఎ..ఏ) గు.,,,గూ.,,గొ.,,గో,,,(ఉ....ఊ,,,ఒ..,ఓ..,,)

ఈవిదముగా హల్లులు అచ్చులతో కలసి మూడు విభాగాలుగా ఉండి యతి వేయటానిసే ప్రాణి విరామము అంటారు

ఉదాహరణ ..,,.,,,,,

గట్టి వానితో స్నేహము గట్టి కొనుము
గేలి చేసెడి వారు సిగ్గిల్లు నట్లు

గొల్ల దేవుని కొల్వగా గూడు మనుచు
చెప్పె రాణి సుబుద్ధుల చిత్తరీతి

గమనించినచో..",గ..,,,,గ" "గే,,,,,గి " "గొ.,,గూ " "చె....చి" లకు స్వరమైత్రి గల హల్లులతో యతి చెల్లుచునున్నది. మూడు విభాగములైన అచ్చులు(ప్రాణములు ) తో చెల్లిన యతి కావున ప్రాణవిరామమైనది,

2) వర్గజయతులు......

క చ ట త ప అనేవి వర్గములని ఒక్కొక్క వర్గములోను 5అక్షరములని మొత్తము 25 అక్షారాలు అని మనం అక్షరమాలలో నేర్చుకొని ఉన్నాము ,ఇప్పుడు ఆ అయిదు వర్గాలలోని చివరి అనునాసికము లైన "ఙ ఞ ణ న మ "లను వదలి వేసి ప్రతి వర్గములోని మొదటి నాలుగు అక్షాలను తీసుకొనిన యెడల .,,,,,

క వర్గము,.,..,, క ఖ గ ఘ
చ వర్గము ,..., చ ఛ జ ఝ
ట వర్గము ,,,,,,,ట ఠ డ ఢ
త వర్గము .....త థ ద ధ
ప వర్గము ,,,,,,,ప ఫ బ భ ఇలా ఉంటాయి కదా....

ఏ వర్గమునకు ఆ వర్గములోని నాలుగు అక్షరములు ఒకదానితో ఒకటి యతి చెల్లును..,,,,సంధి వచ్చినను యతి చెల్లును.కావున ఇవి వర్గజయతులైనాయి.

ఏ వర్గమునకు ఆవర్గము మాత్రమే యతిచెల్లును.,,,,కావున వీటికి వర్గజ యతి అవి నామకరణం జరిగినది ఒక వర్గముతో మరియొక వర్గాక్షరము యతి చెల్లసేరదు. ,,,

"కం"డి మద్య గేహ "ఖం"డితారి సమూహ
"ఖం"జ నాభ దేహ "గా"న మోహ
"గ"రుడ పక్షి వాహ "ఘ"న వాహజస్నేహ
భర్గ వినుత యనిన వర్గ యతులు

ఇది కవర్గములో ఒక అక్షరముతో మరొక అక్షరము యతి చెల్లుట.,..

చ వర్గ ఉదాహరణ ,,,,

"చ"వితి చంద్రుని చూచియు "జం"కు వలదు
"చి"త్తజుని తండ్రి కొలువంగ "చిం"త తొలగు౹
"జ"క్రదరుపేడ శంకలు "జా"రిపోవు౹
"జ"ల్లచల్లన గుండియు "ఝు"ల్లునగున

పై విదముగా చ వర్గము లోని అక్షరములు ఒకదానితో ఒకటి యతి చెల్లినది....

3)బిందు యతులు....,..,..,

అన్ని వర్గములలోని పంచమాక్షరములైన ఙ ఞ ణ న మ అనెడి అనునాసికాక్షరములకు అదే వర్గములోని మిగిలిన నాలుగు అక్షరములు పూర్వబిందువుతో

యతి చెల్లుటనే బిందుయతులు అంటారు

ఙ---ంక ంఖ ంగ ంఘ

ఞ---ంచ ంఛ ంజ ంఝ

ణ---ంట ంఠ ండ ంఢ

న---ంత ంథ ంద ంధ

మ---ంప ంఫ ంబ ంభ

పై విదముగా అనునాసికాక్షరములకు అదే వర్గములోని పూర్వబిందు అక్షరములు యతి చెల్లును,కావున ఇవి బిందు యతులు.,అయినాయి

తే.గీ

జ్ఞాన వేద్యాయ తప్త కాంచ"న విభూష
ణాయ మేచక వర్ణ కంఠ" ప్రియాయ
నగధరాయ నమోస్తు సౌంద"ర్య విజిత
మనసి జాతాయ గోప డింభా"య యనఁగ

( జ్ఞా.,,,,ంచ )(ణా,,,,,,ంఠ) (న.,,,,, ంద)(.మ,,,,ంభా ) యతి చెల్లినది.,,,

4)తద్భవ వ్యాజ విశ్రమములు.,...

తత్+భవం--తత్భవం..సంస్కృతమునుండి వచ్చినది."ఙ"అనెడి కవర్గ పంచమాక్షరం సంస్కృతములో ఉన్న యెడల అది తెలుగులోకి వచ్చు నప్పటికి నకారముగా మారును.న,,,,ణ అనునవి యతి మైత్రి కలవి కావున ఇవి "ఙ" అక్షరముతో యతి చెల్లును.

విఙౌనము,,,,,,,,,,,విన్నాణము
విఙౌపనము,,,,,,,,విన్నపము
యఙము........జన్నము
ఆఙప్తి..........ఆనతి

పైవాటి యాందు పద మద్యమమున కల "ఙ" అనే అక్షరము న గామారినది,

సంజ,,,,.సన్న

ఆజ..,,,,ఆన

వాని యందు పదాంతములో ఉన్న "జ" అనే కవర్గ పంచమాక్షరము న కారముగా మారినది,

ఉదాహరణ ,,,,,,,

జాని చేతంబుజాత శోణకరయనగ

జాతి విద్వేషి నృపనాశక కరయనగ

"జా,,,,,ణ" "జా,,,న" యతి చెల్లినది,

5)విశేష వళులు.........

క ఖ గ ఘ అనే నాలుగు అక్షరాలకు" జ" అనెడి అక్షరంతో యతి చెల్లటం,  ,,,,,ఉదాహరణకు ,,,,,

జానికి నుపదేశ విధి ప్రకారము సేయున్

జా,,,,,,,,,కా యతి చెల్లినది

ఇక్కడ "జ " అనే కవర్గ పంచమాక్షరానికి బిందు పూర్వకంకాని కవర్గములోని క ఖ గ ఘ అనెడి అక్షరాలు యతి చెల్లుట విశేషము కావున ఇది విశేషవళులు అయినది,

6) అనుస్వార సంబంధ యతులు.....

ంట ంఠ ండ ంఢ అనే "ట" వర్గ బిందు పూర్వాక్షరాలు ంత ంథ ంద ంధ అనే "త" వర్గ బిందు పూర్వకాక్షరాలతో యతి చెల్లటాన్ని అను స్వార సంబంధయతులు అంటాము అనుసారము అనగా బిందువు(నిండు సున్నా). ఉదాహరణ ,,,,

--------------------------చం

దాలంబడు నొకప్పుడుందరుగఁధింటం బాడియుంబంటమున్

ం"దా" అనెడి అక్షరానికి" ంట "అనెడి అక్షారానికి యతి చెల్లినది.కావున ఇది అనుస్వార సంబంధ యతి కుదాహరణగా నిలిచినది,,

,,,,,,,,,సశేషం.,,,,

# కవీ - నీ కల

**- Dr మూర్తి చెన్నాప్రగడ, సిడ్నీ**

కవీ

నీ కల నిజమవుతుంది......

నిశి

నిశ్శబ్దం వశమైనప్పుడు,

నీ శ్వాసలో నిక్షిప్తమై

నిర్వేదంగా

నలిగి నశించే

నిషిద్ధ నినాదాలని

శుషుప్త  వివాదాలని

తట్టి లేపి

వెలికి తీయ్......

ఆ నిశ్శబ్దాన్ని మార్చి

నీ శబ్దంగా మలిచేయ్...

అప్పుడు

నీ నిట్టూర్పు  కూడా

నవకవితొకటై

నిర్గతమవుతుంది!

కవీ

నీ కల నిజమవుతుంది!

❖❖❖❖❖



# అనర్థాలకు మూలం! అసూయలే శాపం! (Jealousy)

**శ్రీ అమరనాథ్ జగర్లపూడి- కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, హైద్రాబాద్ -9849545257**



**జీవితంలో** ప్రతి విద్యార్థి, యువత అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే అందుకు కావాల్సిన ప్రధాన లక్షణం భయం బెరుకు లేకుండా ఇతరులతోమాట్లాడగలగటం.మన గురించి మన అవసరం గురించి ఇతరులకు స్పష్టంగా తెలియాలంటే మనం వ్యక్తం చేసే విషయం స్పష్టంగా వినేవారికి అర్థం కావాలి. అందుకే మాట్లాడే మాటకు స్పష్టత అంత అవసరం. ఈనాటి ఈ పోటీ ప్రపంచంలో ఎందరో విద్యార్థులు, యువత తమ భావాలను ఇతరులకు వ్యక్తీకరించే విషయంలో యెంతో ఉద్వేగానికి లోను కావడం కావడం వెనక అడుగు పడటం మన కళ్ళ ముందున్న ప్రత్యక్ష ఉదాహరణలే! దానికి ప్రధాన కారణం తాము ఏమి మాట్లాడితే ఎమౌతుందో అనే ఒక ఆత్మన్యూనతా భావన. నిజానికి దీనిని గురించి ఎవ్వరైనా కూడా అంత ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రయత్నిస్తే ఫలితాలు మన చేతిలోనే ఉంటాయి. అందుకే ఆ దిశగా మన ప్రయత్నాలు జరగాలి.

మౌఖికంగా జరిగే పోటీ పరీక్షలలో (Oral Examinations), గ్రూప్ డిస్కషన్స్ లో (Group Discussions), జనరల్ డిస్కషన్స్ (General Discussions) ఉద్యోగ ఇంటర్వ్యూస్ లో (Job Interviews), పెద్దలతో మాట్లాడే సందర్భాలలో (DiscussionswithAdults)భావాన్ని(Communication)చక్కగావ్యక్తీకరించాలి.సహజంగాభావవ్యక్తీకరణలో(Communication ) లో ప్రధానంగా రెండు రకాల ప్రక్రియలుంటాయి అందులో మొదటిది మాటల ద్వారా వ్యక్తపరిచేది(Verbal Communication) రెండోది హావభావాలు (Non Verbal Communications). మాట్లాడటం యెంత ముఖ్యమో దాన్ని వ్యక్తీకరించే విధానం కూడా (Body language) కూడా అంతే ముఖ్యం. అదే సందర్భాల్లో మనలోని ఆత్మవిశ్వాసం ఇతరులలో కన్పించాలంటే Eye contact (కళ్ల భాష) కూడా తప్పనిసరి. ఇందులో మాట మాట్లాడటం అంటే చక్కటి చిరునవ్వుతో కూడిన హావభావాలతో విషయాన్ని వ్యక్త పరచడం అలాగే మాటను పలికే విధానానికి కూడా (voice Modulation) ప్రాధాన్యతను ఇవ్వాలి. మౌఖిక పరీక్షలలో ఎక్కువ మార్కులు వీటికే పడతాయి. ఈ మూడింటిని సాధన చేశారా విజయం మిమ్మల్ని వెదుక్కుటూ వస్తుంది. వీటిని మనకు మనంగా సాధన (Practise) చేయాలి. అవసరమనుకొంటే అద్దం ముందర నించోని సాధన చేస్తూ మనల్ని పరిశీలించుకోవాలి. ఇది ఏమైనా కష్టమైన పనా ఆలోచించండి! ఇది కొన్ని రోజుల కృషి మరి దీని వలన పొందే ఫలితాలు మాత్రం జీవితాంతం. నిర్ణయం మీదే! మీ చేతుల్లోనే వుంది! ఆలోచించండి!

మనం జీవితంలో మనం అనుకున్నది అనుకున్నట్లు జరగకపోతే మనల్ని మానసికంగా వేధించేది ఆవేశం మరియు ఆవేదన. దాదాపుగా అందరి పరిస్థితులలో ఇవే అనుభవాలు ఎదురౌతూ ఉంటాయి. జీవితంలో అనుకున్న గమ్యాన్ని తాకాలంటే దానికి విద్యార్థి దశ నుండే మన కృషి ప్రారంభం కావాలి. ముఖ్యంగా నేటి విద్యార్థి మరియు యువత లో యెంత మంది తమ లక్ష్య

సాధన కోసం సక్రమముగా తమ సమయాన్ని వినియోగించుకుంటున్నారో ఆలోచించండి! సెల్ ఫోన్స్ లో అవధులు లేని మాటలు, చాటింగ్స్, వెబ్ సైట్స్ లో విహారాలు, ఫేసుబుక్ లు లేదా వాట్సాఅప్ లు కాదా! సాంకేతిక పరిజ్ఞానం వాడుకోవటం తప్పు లేదు తప్పు కాదు కానీ అది మన జీవిత లక్ష్యాన్ని దెబ్బ తీసే విధంగా వుండకూడదు. దేన్నైనా సమతుల్యతతో వినియోగించుకోవాలి. లేకపోతే ఉద్యోగ ప్రయత్నాలలో ప్రతికూల ఫలితాలు (Negative Results) ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఇక్కడ మౌఖిక పోటీలో హాజరయ్యే (Oral Interviews) ప్రతి యువత ఆలోచించాల్సిన ప్రధానమైన విషయం మనకు వుద్యోగం యెంత అవసరమో వుద్యోగం ఇచ్చేవారికి కూడా నిపుణతలు కలిగిన వ్యక్తులు అంత ముఖ్యం . ఎందుకంటె ఏ యాజమాన్యమైనా ఉద్యోగస్తుల మీద ఖర్చు పెట్టె ప్రతి రూపాయిలో మంచి ఉత్పాదకతను (Productivity) కోరుకుంటారు, అలాగే చక్కటి భావవ్యక్తీకరణ వున్న వారితో తమకు కావాల్సిన ఫలితాలు పొందే ప్రయత్నం చేస్తారు. మరి దానికి మన కృషి, సంసిద్ధత ఎలా ఉండాలి?!

- ✓ చదివే చదువుకు సంబంధించి ప్రతి సబ్జెక్టు పై పరిజ్ఞానం పెంచుకోవాలి. ఈ అవగాహన వలన పాఠ్యాంశాలపై వచ్చే ఏ ప్రశ్నలకైనా, ఇంటర్వ్యూ చేసేవారికి తడబాటు లేకుండా ధైర్యంగా సమాధానం చెప్పవచ్చు.
- ✓ చదువులతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి,దీనికై ప్రతి రోజు వార్తా పత్రికల చదవటానికి కొంత సమయాన్ని కేటాయించాలి. దీనివలన సామాజిక, సాంఘీక అంశాలపై పట్టు పెరగటమే కాకుండా పోటీ పరీక్షలలో విజయానికి ఇవి ఎంతో ఉపకరిస్తాయి.
- ✓ పుస్తక పఠనం నిజంగా ఇది ఒక మంచి అలవాటు ప్రతి ఒక్క విద్యార్థి, యువత దీనిని అలవాటుగా చేసుకోవాలి. దీనివలన సామాజిక, సాంఘిక మరియు చారిత్రాత్మక అంశాల పై అవగాహన పెరుగుతుంది.
- ✓ మిత్రుల ప్రత్యక్ష కలయికలలో పోటీ పరీక్షల విషయాలపై సబ్జెక్టు పరంగా,సామాజిక, సాంఘీక అంశాలపై ఒకరితో ఒకరు చర్చలు జరుపుకోవాలి. దీనివలన తప్పొప్పులు సరి చేసుకొనే అవకాశం ఉంటుంది.
- ✓ భయం బెరుకు లేకుండా మాట్లాడటానికి మొదట్లో సాధన అనేది చాలా అవసరం దీనికి మాట్లాడవలసిన ఏ అంశాన్నైనా ముందుగా మన అని అనుకొనే వాళ్ళ ముందర లేదా అద్దం ముందు రిహార్సలస్ చేయాలి.
- ✓ పిల్లలలో భావవ్యక్తీకరణ నిపుణతలు (Communication skills) పెరగటానికి పాఠశాల స్థాయి నుండే వక్తృత్వ పోటీలు (Debating or Electution) తప్పనిసరి చేయాలి ఈ డిమాండ్ పిల్లల తల్లితండ్రుల నుంచి ఉండాలి. దీనివలన పిల్లల్లో నలుగురిలో మాట్లాడే విషయంలో బెరుకు, భయం పోతుంది.
- ✓ ఆత్మన్యూనతా భావాలు (InferiortyComplex)మనకు మనంగా పెంచుకొన్నవే దీనిని మనం అధికమించాలంటే మన కృషే మనకు వారధి. కొందరికి నలుగురిలో మాట్లాడాలంటే భయంగా ఉంటుంది (Social Communication Disorder) దీనిని Speech theraphist ల సహాయంతో లేదా అనుభవజ్ఞులైన పెద్దల ద్వారా పోగొట్టుకోవచ్చు.

ఏమైనా చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే ప్రయోజనం ఉండదు విద్యార్థి దశలో మనం నేర్చుకొనే అవకాశాలు చాలా ఎక్కువ అందుకే మనలో భావవ్యక్తీకరణ నైపుణ్యాల (Communication Skills) పునాదులు విద్యార్థి దశలోనే పడితే విజయం మీదే! విజేతలు మీరే! "ఏదీ తనంతట తానై నీ దారికి రాదు శోధించి సాధించటమే ధీరత్వం" జీవితంలో మనకు మనం నిరూపించుకోవాలంటే దానికై మన సాధన మన కృషే మనకు వజ్రాయుధం!

అమరనాథ్. జగర్లపూడి

❖❖❖❖❖

# వెయ్యిరూపాయల నోటు

- శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

' ఇప్పుడు మల్లెపూలెందుకే?' అన్నాడు చిదాత్మ.

చివుక్కుమంది సుమనకి. మల్లెపూలు కాకపోతే ఆయనలా సిగరెట్లు కావాలా తనకి? ఐనా ఆడదాన్ని మల్లెపూలెందుకే అని అడగడమేమిటి? ' తెల్లచీర కట్టినా, మల్లెపూలు పెట్టినా....' అని ఒక కవిగారన్నట్లు, తను మల్లెపూలు పెట్టినా, చీర సింగారించుకున్నా ఎవరికోసమట? ఆయన కోసం కాదూ? కాని ఆయన సిగరెట్లు కాల్చేది మాత్రం తన కోసం కాదు. దగ్గిరకి కూడా వెళ్ళలేనంత భయంకరమైన కంపు కోసం, ఊపిరితిత్తుల్ని పాడు చేసుకోవడం కోసం.'

నిట్టూర్చింది సుమన. ఆ నిట్టూర్పు లోంచి ఒక నైరాశ్యం పుట్టుకొచ్చింది. అవును. తనకి ఆర్థిక స్వాతంత్ర్యం లేనందు వల్లే కదా, ఈ రోజు మల్లెపూలకి కూడా భర్తని దేవిరించాల్సిన పరిస్థితి వచ్చింది? అదే, తనకి కూడా ఒక సంపాదనంటూ వుంటే ఈ పరిస్థితి వుండేది కాదు కదా?

సుమనకి చిన్నప్పుడు బాగా చదువుకోవాలని, మంచి ఉద్యోగం సంపాదించుకుని తన కాళ్ళమీద తను నిలబడాలని ఎంతో ఆశగా వుండేది. కాని, ఆ రోజుల్లో ఆడది ఊపిరి పీల్చాలా వద్దా, ఆడదానికి చదువు అవసరమా, కాదా అనే చర్చలు, ఎనిమిదో తరగతి కాగానే ఓ అయ్య చేతిలో పెట్టేసి గుండెల మీద కుంపటి లాంటి బరువుని తీర్చేసుకోవాలనే తాపత్రయం కుటుంబాల్లో వుండేవి. అందుకే పదహారేళ్ళకే తనకి ఈ చిదాత్మతో వివాహం అయిపోయింది. అప్పటినించీ సుమనకి తీవ్రమైన అసంతృప్తి. తన చేతులతో తను నాలుగు డబ్బులు సంపాదించుకోలేక పోతున్నానే అన్న బాధ. ఏం కావాలన్నా భర్త దగ్గర చేయి చాచవలసి వస్తోందే అన్న వేదన. తన చదువుకి వివాహం అడ్డమైందన్న అసంతృప్తి కోపంగా మారి ఆ కోపం ఆమె భర్తమీదకు మళ్ళింది. తన భవిష్యత్తుకి, తన ఆశయాలకి రాక్షసుడులా ఈ మొగుడు గారొచ్చి అడ్డు పడ్డాడని ఆయన మీద కక్ష పెంచుకుంది సుమన.

ఇప్పుడింక తనది ఉద్యోగం చేసే వయసు కూడా కాదాయె. మనసు మళ్ళించుకోడానికి ఆ రోజే వచ్చిన వారపత్రిక ' కాలక్షేపం ' చేతిలోకి తీసుకుంది. అందులో కథలపోటీ తాలూకు ఫలితాలు పడ్డాయి. అప్పుడు గుర్తొచ్చింది తను కూడా కథ పంపిన సంగతి. ఆత్రంగా పేజీలు తిరగవేసి చూస్తే, తన కథకి ప్రత్యేక బహుమతి వెయ్యి రూపాయలు వచ్చింది! సుమనకి ఏనుగెక్కినంత సంబరం వచ్చింది. ఈ విషయం ఇంట్లో ఎవరికీ చెప్పక్కర్లేదు. ముఖ్యంగా తన భర్తకి చెప్పకూడదు. ఏం సంతోషిస్తాడు కనక?

మూడు నెలల క్రితం సంగతి గుర్తుకు వచ్చింది. అసలు తనా కథ రాయడానికి కూడా మొగుడుగారే కారణం. అన్నిటికీ ఆంక్షలు పెడతాడు. పాల దగ్గిర్నించీ అన్ని ఖర్చులూ ఆయనే పెడతాడు. తనకేం కావాల్సి వచ్చినా ఆయన్నే అడుక్కోవాలి. పక్కింటి మీనాక్షమ్మ గారు, ఎదురింటి పంకజం గారు తమ కాలనీలో ఏర్పాటు చేసిన చీరల ఎగ్జిబిషనుకి వెళ్తూ తనని కూడా రమ్మన్నారు. తను సంతోషంగా వస్తానని మాట ఇచ్చేసింది.

' ఏమండీ! మన కాలనీలో చీరల ఎగ్జిబిషను పెట్టారట. అందరూ వెళ్తున్నారు. నన్ను కూడా రమ్మన్నారు. మీరు కాస్త డబ్బిస్తే నేను కూడా వెళ్ళి వస్తాను.' అని మొహమాట పడుతూనే అడిగింది.

' ఆ ప్రకటన నేను కూడా చూసాను సుమనా.  వాళ్ళదంతా మోసం.  ఫారిను ఆర్డరు కేన్సిల్ అయిపోయినందు వల్ల రెండు కోట్ల ఖరీదు చేసే బట్టల స్టాక్ నిలవుండి పోయిందనీ, అందుకని ఐదు వేలు ఖరీదు చేసే పట్టుచీర ఐదు వందలకే ఇస్తున్నామని, ఇంకా అన్ని రకాల చీరలు, సూటింగ్స్, షర్టింగ్స్ అతి చవగ్గా ఇచ్చేస్తున్నామని రాసారు.  ఇల్లాంటి ప్రకటనలతో పదిరోజులకో సారి, నగరంలోని ఏదో ఒక ఏరియాలో బట్టల ఎగ్జిబిషను పెడుతూనే వుంటారు.  అవి కొంటే పట్టుమని పదినెలలు కూడా రావు.  నీకు పట్టు చీర కావాలంటే రేపు శనివారం పెద్దషాపుకెడదాం.  నీకు కావల్సినవన్నీ కొనుక్కుందూ గాని.' అని చెప్పి ఆఫీసుకెళిపోయాడు.

సుమనకి మనసు చివుక్కుమంది.  ' ఛీ ఛీ, గుడ్డముక్క కొనుక్కోవాలన్నా ఆయన దగ్గర దేహీ అని చెయ్యి చాచవలసిందే.  అల్లా చాచినా రూపాయి విదల్చకుండా వెళిపోయాడుగా మొగుడు మహారాజు గారు?  దుర్గమ్మతల్లీ!  నిన్ను పూజించే దేశంలో ఆడదాని బ్రతుకు ఎంత దుర్భరంగా వుంది!' అని కసిగా అనుకుంటూ, ఆ రోజు వచ్చిన 'కాలక్షేపం' వార పత్రిక తిరగేస్తుంటే అందులో కథలపోటీ అని ప్రకటన పడింది.  నిజజీవితానికి దగ్గరగా వుండే కథలు కావాలట.  పదివేల నించి వెయ్యి రూపాయల దాకా బహుమతులు వున్నాయి.  అప్పుడే తనకి కథ రాయాలనే ఆలోచన కలిగింది.  ఆ రకంగా తనలోని ఒక కొత్తకోణం వెలుగులోకి వచ్చింది.  గబగబా కాగితాలు, కలం తీసుకుని ' ఆహా, ఏం మొగుడండీ!' అని పేరు పెట్టి ఓ కథ రాసేసి పోస్టు చేసేసింది.

సాయంత్రం తను స్నానం చేసి ఇంట్లోకి వస్తూంటే హాల్లో తన భర్త, పిల్లలు మాట్లాడుకుంటున్న మాటలు చెవిని పడ్డాయి.

' పిల్లలూ!  మీకొక అద్భుతమైన శుభవార్త.  ఏమిటో చెప్పుకోండి చూద్దాం.' చిదాత్మ అడుగుతున్నాడు.

పదిహేనేళ్ళ కూతురు ఆభ అంది, ' నీకు ప్రమోషను వచ్చింది.'

' కాదు.'

పదమూడేళ్ళ కొడుకు నంబి తండ్రి చేతిలోని ' కాలక్షేపం ' వారపత్రిక చూస్తూ  అన్నాడు, '  నీ కథ కాలక్షేపం పత్రికలో పడింది.'

చిదాత్మ నంబిని దగ్గిరకి తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు.  చాలా దగ్గిరకి వచ్చేసావురా.  నా కథ కాదు, అమ్మ కథ, పడలేదు, పడబోతోంది.  అంతేకాదు, అమ్మ కథకి వెయ్యిరూపాయలు బహుమతి కూడా వచ్చింది.

ఇంతలో సుమన హాల్లోకి వచ్చింది.  అందరూ ఆమె చుట్టూ చేరి అభినందనలు చెప్పి ఆడుకోడానికి బైటికి వెళ్ళారు.  చిదాత్మ ఆమె దగ్గిరకి వెళ్ళి చేతులు పట్టుకుని ఊపేస్తూ ' కంగ్రాట్యులేషన్స్ోయి రచయిత్రీ! ' అన్నాడు.

సుమన చిటపటలాడుతూ అంది, ' అమ్మయ్య!  కొన్నాళ్లపాటు మల్లెపూల కోసం మిమ్మల్ని దేవిరించ వలసిన పనిలేదు.'

చిదాత్మ నొచ్చుకుంటూ అన్నాడు, ' రేపు  మా నాన్నగారి తద్దినం.  ఈ వేళ మనిద్దరం కలిసి పడుకోకూడదని అల్లా అన్నాను సుమనా.  పోనీలే, ఆ వెయ్యి రూపాయలతో మల్లె అంట్లు కొని ఇంటి చుట్టూ పాతించెయ్.  ఇంక జీవితంలో మల్లెపూల

కోసం నన్ను దేవిరించక్కర్లేదు.'

సుమన అంతెత్తున ఎగిరిపడింది, ' ఛీ, మీతో మాట్లాడడమంత దరిద్రం మరొకటి లేదు. నేను మందారపువ్వుతో ఒక దెబ్బేస్తే, మీరు కొడవలితో ఒక వేటేస్తారు.'

చిదాత్మ మారు మాట్లాడకుండా అక్కడినించి వెళిపోయాడు. తనేమన్నా ఇంకో మాటంటే ఇంక ఇల్లంతా రణరంగమే అవుతుంది.

కొద్ది నెలలు గడిచాయి. ఒక వారం కాలక్షేపం పత్రికలో సుమన కథ ' ఆహా, ఏం మొగుడండీ!' పడింది. చిదాత్మ ఆఫీసు నించి ఇంటికి వస్తూ కాలక్షేపం పత్రిక ఐదు కాపీలు కొని తీసుకువచ్చాడు. ' సుమనా! ఇదుగోనోయ్, ఈ వారం పత్రికలో నీ కథ వచ్చింది.' అంటూ భార్యకి ఆ పుస్తకాలు ఇచ్చాడు.

సుమన గబగబా తన కథ అచ్చయిన పేజీ తీసి మళ్ళీ ఆ కథంతా చదువుకుంది. ఆమెకి చాలా గర్వం అనిపించింది. ఇంతలో పిల్లలు స్కూలు నించి ఇంటికి వచ్చారు. వాళ్ళందరూ తలో కాపీ తీసుకుని ఆవిడ కథని ఆత్రంగా చదివేసారు.

' చాలా బాగుంది మమ్మీ. సరిగ్గా నాన్నగారు నువ్వు రాసిన కథలో లాగే వుంటారు. బలే కథ రాసావు.' అంది గారాల కూతురు ఆభ. ఆమెకు కూడా ఆడది భారతదేశంలో అణగదొక్క బడుతోందనే భావన చిన్నతనం నించీ మనసులో నాటుకుపోయింది. చిదాత్మ కూతురి మాటలు విని మనసులోనే బాధ పడ్డాడు.

******************************

ఆ రోజు చిదాత్మకి వంట్లో బాగుండక ఆఫీసుకి శలవు పెట్టాడు. పిల్లలకి దసరా శలవులు. అందువల్ల వాళ్ళు కూడా ఇంట్లోనే వున్నారు. మధ్యాహ్నమైంది. సుమన పడగ్గదిలో కునుకు తీస్తోంది. ఆభ, నంబి కంప్యూటర్ లో ఏదో కామెడీ సినిమా చూస్తున్నారు. చిదాత్మ ' హిమాలయ పరమగురువులతో నా జీవనం' అన్న పుస్తకం చదువుకుంటున్నాడు. కాలింగ్ బెల్ మోగితే వెళ్ళి తలుపు తీసాడు. పోస్ట్ మేన్. ' సుమనగారికి మనీఆర్డరండీ.' అన్నాడు. చిదాత్మ మనీఆర్డరు ఫారం తీసుకుని లోపలికి వెళ్ళి సుమన చేత సంతకం చేయించి పోస్ట్ మేన్ కిచ్చాడు. పోస్ట్ మేన్ వెయ్యిరూపాయల నోటు తీసి చిదాత్మకిచ్చి వెళిపోయాడు.

సుమన లోపల్నించి వచ్చి హాల్లో టేబులు దగ్గర కూర్చుంది. చిదాత్మ నవ్వుతూ ఆమె దగ్గరకి వెళ్ళి వెయ్యి రూపాయల నోటు ఆమె చేతిలో పెడుతూ, ' నా మీద కథ రాసావు కనక ఇందులో నాకు కూడా వాటా వస్తుందోయ్ రచయిత్రీ!' అన్నాడు.

ఆభ గబగబా తల్లి దగ్గరకి వెళ్ళి, ' అమ్మా! నాన్నకేనా, మరి నాక్కూడా వాటా లేదా?' అంది.

వెంటనే నంబి అరిచాడు, ' అమ్మా, ఆశ! నీకు నాన్నకేనా? మరి నాకు వాటా లేదా?'

సుమనకి చాలా కోపం వచ్చింది. ఆ వెయ్యి నోటుని మొగుడి మీదకి విసిరి కొట్టింది. ' మొత్తం మీరే తీసుకోండి. వెధవ డబ్బు. నాకేం అక్కర్లేదు. మీ దగ్గిరే వుంచుకోండి. నాకు మల్లెపూలు కావల్సి వచ్చినా మిమ్మల్నే అడుక్కుంటానులెండి.' అంది. పిల్లలు తల్లి కోపం చూసి బిక్కమొహాలతో లోపలికి వెళిపోయారు. చిదాత్మ కింద పడ్డ నోటు తీసి సుమన టేబులు మీద

పెడుతూ అన్నాడు, ' సారీ సుమనా!  నేనేదో వేళాకోళంగా అన్నాను కాని, నీ సంపాదన ఇది.  అందులో నీ మేథస్సుని ఉపయోగించి, సృజనాత్మకంగా రాసిన మొదటి కథకే బహుమతిగా వచ్చిన డబ్బిది.  నువ్వు రచయిత్రిగా ఎంతో ఎత్తుకి ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను.  విష్ యూ ఆల్ ది బెస్ట్.  డబ్బు మీద మాత్రం కోపం తెచ్చుకోవద్దు.'  అని లోపలికి వెళిపోయాడు.

సుమనకి డబ్బు వచ్చిన సంతోషం లేకుండా పోయింది.  వంటింట్లోకి వెళ్ళి తోటకూర తెచ్చుకుని, టేబులు దగ్గర కూచుని ఒక్కొక్క ఆకుని పరీక్షగా చూస్తూ, పురుగులున్న ఆకులు తీసేసి మంచి ఆకులన్నీ ఏరి చక్కగా ఒక ప్లేస్టిక్ బ్యాగ్ లో పోసి, మూట కట్టి తీసికెళ్ళి ఫ్రిజ్ లో పెట్టింది.  అల్లా పని చేసుకుంటూంటే, ఆమె మనసు కాస్త ప్రశాంతత పొందింది.  తరవాత కాస్త శనగపిండి కలిపి, అరటికాయ ముక్కలు నిలువుగా తరిగి బజ్జీలు చేసింది.  అవి నాలుగు ప్లేట్లలో సర్ది పిల్లలిద్దరికీ, తన భర్తకి తలో ప్లేటు ఇచ్చి, తనో రెండు బజ్జీలు తిని మళ్ళీ వంటింట్లోకి వెళ్ళి రెండు గ్లాసుల్లో కాఫీ కలిపి తీసుకు వచ్చి, ఒక గ్లాసు భర్తకి ఇచ్చి, రెండోగ్లాసు తను తీసుకుని తాగుతూ టి.వి. చూడసాగింది.  ఇంతలో పక్కింటమ్మాయి, పేరు సన్నుతి, ఆభతో కలిసి చదువుకుంటోంది, ఆభ కోసం వచ్చింది.  ఆభ లోపలుంటే సన్నుతి కాసేపు సుమన దగ్గిర కూచుంది.  ఇంతలో ఆభ వచ్చింది.  ఆభ సన్నుతి లోపలికి వెళ్ళారు.  ఇంతలో చాకలమ్మాయి విస్త్రీ బట్టలు తీసుకు వచ్చింది.  సుమన పద్దు చూసి, బట్టలు తీసికెళ్ళి బీరువాలో సర్దింది.  తర్వాత ఆ అమ్మాయికివ్వవలసిన డబ్బు లెక్క చూసి భర్త దగ్గిరకి వెళ్ళి చాకలికి 'నలభై అయిదు రూపాయలు ఇవ్వాలి' అంది.  చిదాత్మ జేబులోంచి నలభై అయిదు రూపాయలు తీసి చాకలికి ఇచ్చాడు.  ఆమె డబ్బు తీసుకుని వెళిపోయింది.  కాసేపటిలో సన్నుతి కూడా వాళ్ళ ఇంటికి వెళిపోయింది.  ఇంతలో పనిమనిషి వచ్చింది.  ఆమె ఇల్లంతా తుడిచేసి, వంటింట్లో వున్న గిన్నెలన్నీ తీసికెళ్ళి శుభ్రం చేసి, మళ్ళీ వంటింట్లో సర్దేసి, హాల్లోకి వచ్చింది.  సుమన కాలక్షేపం పత్రిక తిరగేస్తుంటే ఆమె దగ్గిరకి వెళ్ళి, ' అమ్మా!  నేను వెళ్తున్నానమ్మా.' అని చెప్పి వెళిపోయింది.

రాత్రి భోజనాలయాయి.  అందరూ పడుకున్నారు.  సుమన కూడా వంటిల్లు సర్దేసి తన గదిలోకి వెళ్ళి మంచం మీద గోడ వైపుకి తిరిగి పడుకుంది.  ఆమె మనసంతా గందరగోళంగా వుంది.  తను అనవసరంగా భర్త మీద కోపం తెచ్చుకుందేమో అనిపించింది.  ఐనా శుభమా అంటూ మొదటి సంపాదన చేతికి వస్తే, కాకుల్లా అందరూ మూగిపోయి నాకెంతిస్తావంటే నాకెంతిస్తావు అంటూంటే తనకి మాత్రం కోపం రావడంలో తప్పేముంది అనిపించింది.  అల్లా ఆలోచనల్లో వుండగా అకస్మాత్తుగా తను ఆ వెయ్యి రూపాయల నోటుని తీసుకోలేదని గుర్తుకు వచ్చింది.  వెంటనే దిగ్గున లేచి హాల్లోకి వెళ్ళింది.  టేబులు మీద వెయ్యి రూపాయల నోటు లేదు.  హాలంతా వెదికింది.  ఎక్కడా కనపడలేదు.  టేబులు మీద వున్న పుస్తకాలన్నీ పేజీలు తిరగేసి చూసింది.  దొరకలేదు.  ఎవరు తీసి వుంటారు?  ఎవరైనా ఎందుకు తీస్తారు?  ఈ ఇంట్లో డబ్బు పోవడమన్నది ఎప్పుడూ జరగలేదు.  అందుకని దొంగతనం జరిగే ఆస్కారమే లేదు.  తనకి కోపం వచ్చి వెయ్యి రూపాయల నోటుని భర్త మీదకి విసిరేసింది.  అప్పుడు ఆ నోటు తన భర్త తీసుకున్నాడు.   తరవాత తను ఆ నోటుని తీసుకోలేదు.  తను విసిరేసినంత మాత్రాన భర్త ఆ నోటుని తన దగ్గరే వుంచేసుకుంటాడా?  ఏమన్న పెద్దమనిషి?  తిరిగి ఆ డబ్బుని తనకివ్వద్దూ?  మగాళ్ళు డబ్బంటే అంత కక్కుర్తిగా వుంటారా?  ' ఆహా, ఏం మొగుడండీ?' అని తను సరిగ్గానే కథ రాసింది.  అందుకే తనకి బహుమతి కూడా వచ్చింది.

సుమనకి కోపం తారాస్థాయికి చేరుకుంది.  విసవిసా నడుచుకుంటూ పడగ్గదిలోకి వెళ్ళింది.  తన భర్త ఇంకా నిద్ర పోలేదని తెలుస్తూనే వుంది.  అటూ ఇటూ దొర్లుతున్నాడు.  గబగబా చిదాత్మ దగ్గిరకి వెళ్ళి గట్టిగా అడిగింది, ' ఆ వెయ్యి రూపాయలు ఏం చేసారు?'

చిదాత్మ ఉలిక్కిపడి లేచాడు.  ' ఏమిటి నువ్వంటున్నది?'

' నేను చికాకులో వుండి ఏదో అంటే నా వెయ్యి రూపాయలు నాకివ్వకుండా తీసేసుకుంటారా? నా డబ్బు మీద కూడా మీకు కక్కుర్తేనా?'

చిదాత్మ మౌనంగా లేచి గోడ వంకీకున్న చొక్కాజేబు లోంచి వెయ్యిరూపాయల నోటు తీసి సుమనకిచ్చాడు.

సుమన విసురుగా ఆ నోటు తీసుకుంటూ అంది, ' నాకు తెలుసు మీ లేకి బుద్ధి. ఆడదాని సంపాదన మీద ఆశపడడానికి మీకు సిగ్గుగా లేదూ?'

చిదాత్మ ' సారీ సుమనా! నీకు కోపం తగ్గాక ఇద్దామనుకున్నాను.' అని చెప్పి పడుకుండిపోయాడు.

************************************

తెల్లవారింది. చిదాత్మ సుమన ఇచ్చిన కాఫీ తాగాడు. అతడి మనసంతా చికాకుగా వుంది. తీవ్రంగా ఆలోచించసాగాడు.

' ఈ ఇంట్లో వున్నది నలుగురం. నేను, సుమన, ఆభ, నంబి. నేను ఆ వెయ్యి రూపాయలు తీసుకోలేదు. సుమన విసిరేస్తే నేనే తీసి ఆమె టేబులు మీద వుంచాను. కాని సుమన రాత్రి అంత కోపంగా వచ్చి నిలదీసేసరికి అంత రాత్రి వేళ గొడవెందుకని మాట్లాడకుండా నా జేబులోంచి వేరే వెయ్యి రూపాయల నోటు తీసి ఆమెకిచ్చేసాను. ఆమె పడుకున్న తర్వాత మౌనంగా వచ్చి హాలంతా అంగుళం, అంగుళం వెతికాను. ఎక్కడా దొరకలేదు. అందుచేత ఖచ్చితంగా ఎవరో దొంగిలించారు. ఐతే ఎవరు? నేనెల్లాగు కాదు కదా? ఇంక సుమన. ఆమె కూడా తీసుకోలేదని ఆమె మాటల ద్వారా తెలిసింది. నేను టేబులు మీద పెట్టి తరవాత తనే తీసుకుంటుందిలే అనుకున్నాను. కాని కోపంలో వుండి ఆమె తీసుకోలేదన్న మాట! ఇంక ఆభ, నంబి. వాళ్ళిద్దరూ ఎప్పుడు డబ్బు అవసరం వచ్చినా తిన్నగా నా దగ్గిరకే వచ్చి అడుగుతారు కాని, నా జేబులో చెయ్యి కూడా పెట్టరు. నేనెప్పుడైనా పర్సు టేబులు మీద మర్చిపోతే ఆభ గాని, నంబి గాని తీసుకు వచ్చి ఇస్తూనే వుంటారు. అలాంటి సమయాల్లో కూడా పర్సు కనీసం తెరిచి చూడరు. అందుకని వాళ్ళు ఖచ్చితంగా దొంగతనం చెయ్యలేదు. ఐతే ఇంకెవరు తీసి వుంటారు? ఎవరికి తియ్యడానికి ఆ అవకాశం వుంది? ఇది ఖచ్చితంగా బైటివాళ్ళ పనే. ఆ నోటు తను టేబులు మీద పెట్టాక పక్కింటి అమ్మాయి సన్నుతి వచ్చింది. చాలా సేపు హాల్లోనే తచ్చట్లాడింది. తర్వాత ఆభతో కలిసి గదిలోకి వెళ్ళింది. తరవాత కాసేపటికే హడావిడిగా వాళ్ళింటికి వెళిపోయింది. అందుకని ఆమెని అనుమనితురాలు నెంబరు ఒకటిగా చేరుస్తున్నాను. ఇంక చాకలి అమ్మాయి వచ్చింది. ఆమెకి డబ్బు ఇవ్వాలని సుమన నా గదిలోకి వచ్చి అడిగింది. ఆ టైములో పిల్లలు కూడా హాల్లో లేరు. ఆ అవకాశం చూసుకుని ఆ అమ్మాయి తీసిందా? తీసి వుండవచ్చు. అందుకని ఆమెని నెంబరు రెండు అనుమానితురాలిగా చేర్చాలి. ఇంక తర్వాత పనిమనిషి వచ్చింది. అప్పుడు సుమన కొంత సేపు వంటింట్లోను, కొంతసేపు పడగ్గదిలోను గడిపింది. మధ్యలో బాత్ రూములోకి కూడా వెళ్ళింది. అంటే పనిమనిషికి కూడా తియ్యడానికి కావలసినంత సమయం చిక్కింది. అందువల్ల ఆమెని అనుమానితురాలు నెంబరు మూడుగా చేర్చాలి. ఇంతవరకూ బాగానే వుంది. ఇప్పుడు ఈ ముగ్గురిలో దొంగెవరో ఎలా కనుక్కోవాలి? పోలీసు కంప్లెయింట్ ఇవ్వనా? ఇస్తే బాగానే వుంటుంది. పోలీసులు వాళ్ళు ముగ్గుర్నీ స్టేషనుకి పిలిపించి ఇంటరాగేషను చేస్తారు. వాళ్ళకి దొంగల మనస్తత్వాలు బాగానే తెలుస్తాయి. అందుకని ఇట్టే దొంగ ఎవరో కనిపెట్టెయ్యగలరు. కాని పోలీసు కంప్లెయింటు ఇస్తానంటే సుమన ఒప్పుకుంటుందా? రేపటినించీ పనిమనిషి మానేస్తుంది. నేను పోలీసులకి కంప్లెయింట్ ఇచ్చానని తెలుస్తే ఇంక ఏ పనిమనిషి పనిలోకి రాదు. వాళ్ళలో చాలా కట్టు వుంటుంది. పనిమనిషి లేకపోతే ఇల్లు నరకమే. అందుకని సుమన

ఒప్పుకోదు.  ఎదురు తననే ఝాడించి పారేస్తుంది.  చాకలి ఐనా అంతే.  ఆమె మానేసిందంటే బట్టలు ఎవరు విస్త్రీ చేస్తారు.?  తన బట్టలు, పిల్లల బట్టలు, సుమన చీరలు అన్నీ కలిపి ఎప్పుడూ చాలానే వుంటాయి.    ఆమె మానేసిందంటే పరిస్థితి చాలా భయంకరంగా వుంటుంది.  అంతేకాదు, చిన్నపిల్ల సన్నుతి మీద కంప్లెయింట్ ఇస్తే ఆమె తలిదండ్రులు ఊరుకుంటారా?  ఇంటిమీదకొచ్చి నానా యాగీ చేసెయ్యరూ?  ఊహు!  లాభం లేదు.  పోలీసు కంప్లెయింట్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదు.  ఐతే వెయ్యిరూపాయలకి నీళ్ళు వదులుకోవల్సిందేనా?'

మనసొప్పలేదు చిదాత్మకి.  ఈ కేసు ఎవరైనా ప్రఖ్యాత డిటెక్టివ్ వచ్చి పరిశోధిస్తే ఎంత బాగుండును!

ఇంతలో మొహం కడుక్కుని నంబి హాల్లోకి వచ్చాడు.  వస్తూనే తండ్రి ముఖకవళికలు దీక్షగా గమనించాడు.  ఆయన ఏదో చాలా ముఖ్యమైన విషయం గురించి మధనపడుతున్నాడని అర్ధమైంది.  ఏమై వుంటుంది?  మళ్ళీ పొద్దున్నే అమ్మ, నాన్న ఏదైనా గొడవ పడ్డారా?  పడితే గిడితే ఆ వెయ్యి రూపాయల గురించే అయివుంటుంది.  ఒక్క వెయ్యిరూపాయలు ఇంట్లో ఎంత చిచ్చు రేపుతోంది?

మెల్లిగా తండ్రి దగ్గరకి వెళ్ళి అడిగాడు, ' నాన్నా ?  ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లున్నారు?'

చటుక్కున తండ్రికి తట్టింది!  ఎస్!  ఈ కేసు డిటెక్టివ్ కి అప్పగించాల్సిందే.  ఆ డిటెక్టివ్ ఎవరో కాదు, డిటెక్టివ్ నంబి!  నంబి సామాన్యుడు కాదు.  అఖండమైన తెలివి తేటలున్న వాడు.  అన్నీ సునిశితంగా పరిశీలిస్తాడు.  అన్నీ క్షణాలలో ఆకళింపు చేసేసుకుంటాడు.  అందుకని నంబికే ఈ కేసు అప్పగించాలి.  ఇంట్లో జరిగిన దొంగతనాన్ని గుట్టు చప్పుడు కాకుండా పరిశోధించడానికి ఇంట్లోని డిటెక్టివ్ నంబి మాత్రమే సరి ఐన వాడు.

' నంబీ!  ఒక్కసారి నా గదిలోకి రా.  నీతో ఒక విషయం మాట్లాడాలి.  ఇక్కడ మాట్లాడుకుంటే అమ్మ వింటుంది.' అంటూ చిదాత్మ తన గదిలోకి నడిచాడు.

'తన ఊహ కరెక్టే.  ఆ వెయ్యి రూపాయల గురించే మళ్ళీ తల్లి, తండ్రి దొమ్ములాడుకున్నట్లున్నారు.' ఇలా ఆలోచించుకుంటూ నంబి తండ్రిని అనుసరించాడు.

గదిలోకి వెళ్ళగానే చిదాత్మ నంబికి విషయమంతా వివరించాడు.  'ఇంతవరకు నేను చేసిన పరిశోధన కూడా నీకు చెప్పాలిరా' అంటూ తన ఆలోచనలు చెప్పబోయాడు.

నంబి గంభీరంగా అన్నాడు, ' వద్దు నాన్నా, మీ ఆలోచనలు నన్ను ప్రభావితం చేసే ప్రమాదముంది.'

చిదాత్మకి సంతోషమేసింది.  ఎంత ఆరిందాలాగు, ఎంత పరిపక్వత వున్నవాడిలాగు మాట్లాడుతున్నాడు!  ' కాదురా, నేను ముగ్గుర్ని అనుమానితుల జాబితాలో చేర్చాను.  ఐతే నేను పోలీసులకి కంప్లెయింట్ ఇవ్వదలుచుకోలేదు.  ఇస్తే పరిణామాలు ఎలా వుంటాయో కూడా నీకు చెబుతాను.  అందుకని నువ్వు విని, ఏం చెయ్యాలో ఆలోచిస్తే బాగుంటుంది.'

' సరే, చెప్పండి.'

చిదాత్మ నంబికి విషయమంతా వివరించాడు.  తన ఆలోచనలన్నీ కూడా చెప్పాడు.  ' అందుకని పోలీసు కంప్లెయింట్

ఇవ్వడం నాకిష్టం లేదురా. దీన్ని ఎలా పరిష్కరించాలో నువ్వే ఆలోచించు. వెయ్యి రూపాయలే కదా, పోతే పోనీ అంటావా? అదికూడా నాకిష్టమే. అనవసరంగా రాద్ధాంతం చేసుకుని కొత్త సమస్యలని కొనితెచ్చుకోవడం కూడా నాకిష్టం లేదు. అందుకని మేటరంతా నీకే వదిలేస్తున్నాను.'

నంబి తీవ్రంగా ఆలోచించసాగాడు. ' వెయ్యి రూపాయలు మాయం కావడానికి రెండు మార్గాలున్నాయి. ముందు రెండవ దాని గురించి ఆలోచిద్దాం. నాన్నగారు చెప్పినట్లు వెయ్యినోటు దొంగిలించబడి వుంటే ఆ ముగ్గురూ ముఖ్యమైన అనుమానితులే. అంత మొత్తం కంటిముందు కనబడి, అవకాశం దొరుకుతూంటే ఎవరు మాత్రం ఊరుకోగలరు? కామ్ గా తీసి జేబులోనో, జాకెట్టులోనో ఆ నోటుని కుక్కేసుకుని వుంటారు. అందుకని ముగ్గుర్నీ వేరువేరుగా ప్రశ్నించాల్సి వుంటుంది.

ముందు అనుమానితురాలు నెంబరు వన్ ! సన్నుతి. చిన్నపిల్ల. చిన్నపిల్ల ఏమిటి? అక్క వయసే వుంటుందిగా? పెద్దపిల్లే. డబ్బు విలువ తెలిసిన అమ్మాయే. పైగా ఆభ వచ్చేలోపున హాల్లో తచ్చట్లాడింది. ఆమె వచ్చినప్పుడు కొంతసేపు హాల్లో ఎవరూ లేరు కూడాను. అందుకని ఆమె తియ్యడానికి ఆస్కారం చాలానే వుంది. ఒక పని చేస్తాను. వాళ్ళింటికి వెళ్ళి సన్నుతితో కాసేపు బాతాఖానీ వేస్తాను. మాటల సందర్భంలో అన్నట్లుగా మా ఇంట్లో నిన్న వెయ్యిరూపాయలు పోయిందని చెబుతాను. అప్పుడు ఆమె ముఖకవళికలు ఎలా మారతాయో సరిగ్గా పరిశీలిస్తే తెలిసిపోతుంది. అప్పుడు పోలీసు కంప్లెయింట్ ఇస్తున్నామని హెచ్చరిస్తాను. పోలీసులు కేసుని అల్లాటప్పాగా తీసుకోరని, నిముషాల్లో దొంగని పట్టుకుని కటకటాల వెనక్కి తోసేస్తారని చెబుతాను. అంత గొడవ జరిగేకన్నా ఆ డబ్బు తీసినవాళ్ళు నేరుగా నా దగ్గిరకి వచ్చి ఆ వెయ్యిరూపాయలు ఇచ్చేస్తే, ఇంక ఆ విషయం ఎవరికీ చెప్పనని, కామ్ గా తండ్రి దగ్గిరకి వెళ్ళి, నాన్నా, ఈ నోటు హాల్లోనే పడివుందని, మీరెవరూ సరిగ్గా చూడ లేదని చెప్పి ఆ నోటుని ఆయనకిచ్చేస్తాను. దానితో ఇంక ఏ గొడవా వుండదు. అని చెబుతాను. అప్పుడు భయపడి సన్నుతి ఆ నోటుని తీసుకొచ్చి తనకిచ్చేస్తుంది. ఈ ఆలోచన బాగానే వుందనిపించింది నంబికి.

ఇంక అనుమానితురాలు నెంబర్ టూ అండ్ త్రీ! ఇంటికి రోజూ వచ్చే బైటి మనుషులు. వాళ్ళకి నెమ్మదిగా చెబుతే బుర్రకెక్కదు. తీసినా మాకేమీ తెలియదని డబాయిస్తారు. పోలీసు కంప్లెయింట్ ఇస్తామంటే ఇచ్చుకోమంటారు. అందుకని వాళ్ళతో నయాన సాధించలేం. అందుకని వాళ్ళని రెడ్ హ్యాండెడ్ గానే పట్టుకోవాలి. అందుకని ఒక పని చేస్తాను. నాన్నగారి దగ్గర ఒక ఐదువందల నోటు అడిగి తీసుకుంటాను. అది పనిమనిషి రాకముందు హాల్లో పడేస్తాను. నేను అక్కడున్న బట్టలపెట్టెలో బట్టలన్నీ తీసేసి దూరి కూచుంటాను. ఆ పెట్టెకున్న కన్నాల్లోంచి జరిగేదంతా చూస్తూ వుంటాను. పనిమనిషి వచ్చి ఆ ఐదువందల నోటుని జాగ్రత్తగా మాకు అప్పచెప్పిందా, ఏ గొడవా లేదు. ఆమె దొంగ కాదని నిర్ధారణ అయిపోతుంది. అలా కాక ఆమె ఆ ఐదువందల నోటుని తీసుకుని జాకెట్టులో కుక్కుకుందా, వెంటనే పెట్టెలోంచి బైటికి వచ్చి ఆమె చెయ్యి పట్టుకుంటాను. మర్యాదగా ఆ ఐదువందలు, నిన్న తీసుకున్న వెయ్యి రూపాయలు ఇచ్చెయ్యమని గట్టిగా అడుగుతాను. ఒకవేళ మొండికేస్తే, 'ఉండు, ఇప్పుడే పోలీసులకి ఫోను చేస్తాను. దెబ్బకి నువ్విప్పుడు జాకెట్లో దాచిన ఐదువందలు బైటికి వచ్చి, నువ్వు కటకటాల వెనక్కి వెళిపోతావు, తర్వాత పోలీసుల లాఠీదెబ్బలే నీకు బుద్ధి చెబుతాయి.' అని బెదిరిస్తాను. దాంతో చచ్చినట్లు కాళ్ళబేరానికి వస్తుంది. ఇప్పుడు నువ్వు ఆ పదిహేను వందలు ఇచ్చేస్తే నేనింక ఎవ్వరికీ చెప్పనని, కామ్ గా ఆ వెయ్యి రూపాయలు హాల్లో పడేసుకుంటే నాకు దొరికాయని చెప్పి ఇంట్లో ఇచ్చేస్తానని, అప్పుడింక ఏ గొడవా వుండదని చెబుతాను. అంతేకాదు, ఆ డబ్బు తిరిగి తీసుకువచ్చి ఇచ్చేస్తే నీకు వంద రూపాయలు బహుమతిగా కూడా ఇస్తానని ఆశ పెడతాను. అప్పుడు ఈ కేసు సజావుగా పరిష్కారమై పోతుంది. ఇదే చిట్కా చాకలి మీద కూడా ఉపయోగిస్తాను. ఇదే సరైన పద్ధతి.

ఇంక ఆ వెయ్యిరూపాయలు మాయమైపోడానికి ఆస్కారమున్న మొదటి మార్గం గురించి ఆలోచిద్దాం. నాన్నగారు వెళ్ళి ఆ వెయ్యిరూపాయల నోటుని పోస్ట్ మేన్ దగ్గిరనించి తీసుకున్నారు. అ తర్వాత ఆ నోటుని తీసుకువచ్చి అమ్మకిచ్చారు. కాసేపు గడిచింది. మేము సరదాగా వాటా ఇమ్మని అడిగేసరికి అమ్మకి కోపం వచ్చింది. అప్పుడు ఆ నోటుని నాన్నగారి మీదకి విసిరేసింది. ఐతే ఆ నోటు నేల మీద పడిపోయింది. నాన్నగారు ఆ నోటుని తీసుకుని అమ్మ చేతులకివ్వకుండా టేబులు మీద పెట్టారు. అమ్మ ఆ నోటుని తీసుకోలేదు. అంటే ఆ నోటు టేబులు మీదే వుండాలి. అప్పుడు హాల్లో ఫేను తిరగటల్లేదు. కనక నోటు ఎగిరిపోవడానికి ఆస్కారం లేదు. ఒక వేళ ఎగిరినా హాల్లోనే ఏ మూలకో వెళిపోవాలి. ఐనా నాన్నగారు హాలంతా వెతికానంటున్నారు కదా? ఏమో, ఒక వేళ ఆయన చూపు ఆ నోటుమీదకి వెళ్ళలేదేమో.

నంబి క్షణం ఆలస్యం చెయ్యకుండా హాల్లోకి వెళ్ళి మొత్తం హాలంతా జల్లెడ పట్టేసాడు. ఎక్కడా లేదు. ఇంక టేబులు మీద పుస్తకాల్లో వుండవచ్చా? పుస్తకాలన్నీ పేజీ పేజీ తిరగేసి చూసాడు. ఊహు, దొరకలేదు. అప్పుడు టేబులు దగ్గర అమ్మ కూచుని వుంది. ఆ సమయంలో అమ్మ ఏం చేస్తోంది? బజ్జీలు చేసింది. అందుకోసం అరటికాయలు తరిగింది. ఇంకా ఏం చేసింది?

నంబి గబగబా తల్లి దగ్గిరకి వెళ్ళాడు. ఆవిడ వంటింట్లో బియ్యం ఏరుతోంది. అడిగాడు, ' అమ్మా, నిన్నటి బజ్జీలు ఇంకా వున్నాయా?'

సుమన విసుగ్గా అంది, ' ఇంకా ఎక్కడుంటాయిరా? కొద్దిగానే సరిపడగా చేసాను. ఏం, మళ్ళీ చెయ్యమంటావా?'

' అబ్బే, అక్కర్లేదమ్మా. అమ్మా! నిన్నొకటి అడగనా?'

' ఏమిటిరా?'

' నిన్న నువ్వు టేబులు మీద కూచుని అరటికాయలు తరిగావు. అవునా?'

' లేదురా. అరటికాయలు వంటింట్లోనే తరిగాను.'

' మరి టేబులు దగ్గర ఇంకేం కూరలు తరిగావమ్మా?'

సుమన విసుగ్గా అంది, ' నీకెందుకురా ఆ గొడవంతా? ఇంకేం పనిలేదా నీకు? పోయి నీ చదువు నువ్వు చదువుకోక?'

' అమ్మా, ప్లీజ్, చెప్పమ్మా.'

' తోటకూర ఏరి ప్లేస్టిక్ బేగ్ లో పెట్టి ఫ్రిజ్ లో పెట్టాను. ఇవాళ పులుసు చేద్దామని.'

నంబి ఎగిరి గంతేసాడు. ' యురేకా! దొరికిందనే అనుకుంటున్నాను.'

సుమన ఆశ్చర్యంగా అడిగింది, ' ఏమిట్రా?'

' చెబుతానుండమ్మా.' అంటూ గబగబా ఫ్రిజ్ దగ్గిరకెళ్ళి, అందులోంచి తోటకూర వున్న కేరీబేగ్ బైటికి తీసి అందులో తోటకూరంతా చేటలో ఒంపాడు. అందులోంచి సిగ్గు సిగ్గుగా వెయ్యిరూపాయల నోటు తొంగి చూస్తోంది. ' ఇదుగోనమ్మా, నీకు

పోస్ట్ మేన్ తెచ్చిచ్చిన వెయ్యిరూపాయల నోటు.' అన్నాడు ఆనందంగా.

సుమన నిర్ఘాంతపోయింది. ' ఏమిటిరా నువ్వంటున్నది? ఈ వెయ్యిరూపాయలేమిటి?'

' అవునమ్మా. ఇది నీదే. నాన్నగారు టేబులు మీద పెట్టిన వెయ్యిరూపాయలు పోయిందని నాతో చెప్పారు. నేను పనిమనిషి తీసిందా, లేకపోతే చాకలి తీసిందా అని ఆలోచించాను. ఐనా, దానికన్నా ముందు ఇంటిలో వెతికి, లేదని నిర్ధారించుకున్నాక అప్పుడు వాళ్ళని అనుమానించడం మంచిదని అనుకున్నాను. అందుకే ఎక్కడ దొరకడానికి అవకాశం వుందా అని ఆలోచించాను. మన అదృష్టం. మనింట్లోనే వుంది.' అని చెప్పి ఆ వెయ్యిరూపాయలు తల్లికిచ్చేసాడు. ' వెయ్యి రూపాయలు దొరికాయని నాన్నగారికి చెప్పాలి.' అని వెళ్ళబోతుంటే, ' నీకు ప్రైవేటుకి టైమయినట్టుందిగా, నువ్వెళ్ళు, నాన్నగారికి నేను చెబుతానులే.' అంది సుమన. సరే అని నంబి పుస్తకాలు తీసుకుని బైటికి వెళిపోయాడు.

సుమన మనసు సిగ్గుతో చితికిపోయింది. ఈ వెయ్యి రూపాయల గురించి తను భర్తని ఎన్నెన్ని మాటలంది? ఐనా ఆయన తిరిగి పల్లెత్తు మాట కూడా అనలేదు. పైగా జేబులోంచి వేరే ఇంకొక వెయ్యి రూపాయల నోటు తీసి ఇచ్చేసారు. పెళ్ళైనప్పటినించీ ఇంతే. తను చాలా దూకుడుగా వుంటోంది. కాని ఆయన సహనంతో అన్నిటికీ సర్దుకుపోతున్నాడు. ఆలోచిస్తున్నంత కొద్దీ ఆయన వ్యక్తిత్వం ఎవరెస్టు శిఖరమంత ఎత్తుకి ఎదిగిపోయి కనిపించసాగింది. పశ్చాత్తాపపడుతూ పడగ్గదిలోకి వెళ్ళింది.

చిదాత్మ ఏదో వేదాంతం పుస్తకం చదువుకుంటున్నాడు. సుమన మౌనంగా ఆయన చేతిలో వెయ్యి రూపాయల నోటు పెట్టి కాళ్ళమీద వాలిపోయింది. చిదాత్మ ఉలిక్కిపడ్డాడు. ' సుమనా! ఏమిటిది? నాకెందుకీ వెయ్యిరూపాయలు?'

' ఈ నోటు తోటకూర పెట్టిన బేగ్ లో వుందండి. నంబి కనిపెట్టి బైటికి తీసాడు.'

' వావ్! గ్రేట్!! నాకు తెలుసు. నంబిగాడు అసాధ్యుడు. బలే కనిపెట్టేసాడే!'

సుమన ఏడుస్తూ చిదాత్మ గుండెల మీద వాలిపోయింది. ' ఏమండీ, నేను..........నేను.........నన్ను ...........నన్ను............' అంటూంటే గొంతు పూడుకుపోయి మాటలు రాలేదు.

చిదాత్మ అన్నాడు, ' లేదు సుమనా! నేనెంత పొరపాటు చేస్తున్నానో నాకిప్పుడే తెలిసివస్తోంది. ఇందాకటినించీ ఆ విషయమే ఆలోచిస్తున్నాను. పెళ్ళైనప్పటినించీ నేను చాలా మూర్ఖంగా ప్రవర్తిస్తూ వచ్చాను. ఇప్పుడు అర్థమవుతోంది. ఇంట్లో ఆడదానికి కూడా కొంచెం ఆర్థిక స్వాతంత్ర్యం వుండాలని తెలుసుకున్నాను. నేను ఖర్చు పెట్టడం వేరు, నీ చేతులతో నీకు కావలసిన వాటికోసం నువ్వు ఖర్చు పెట్టుకోవడం వేరు. ఇన్నాళ్ళూ నువ్వు ఎంత న్యూనతా భావంతో బాధపడ్డావో ఆలోచిస్తుంటే, నా మీద నాకే అసహ్యం వేస్తోంది. ఇదుగో, ఈ క్షణం నించే పద్ధతి మార్చుకుంటున్నాను.' అంటూ జేబులోంచి కొన్ని వెయ్యిరూపాయల నోట్లు తీసి ఆమె చేతిలో వుంచాడు.

' దేనికండీ ఈ డబ్బు?' అని అడిగింది సుమన.

' ఇంకనించీ ప్రతినెలా జీతం రాగానే నీకు కొంత డబ్బు ఇచ్చేస్తూ వుంటాను. పనిమనిషికి జీతం లెఖ్ఖ చూసి నువ్వే ఇచ్చేస్తూ వుండు. అల్లాగే పాలవాడికి, పేపరువాడికి, కేబులు వాడికి నెల నెలా నువ్వే డబ్బులు ఇచ్చేస్తూ వుండు. కావలసిన

కూరలు ఇంటికొచ్చే కూరలబండిలో నువ్వే కొనుక్కో. అంతే కాదు, నీ చిల్లర ఖర్చులు నీ చేత్తో నువ్వే ఖర్చు పెట్టుకుంటూ వుండు. నీకిచ్చిన డబ్బుకి నిన్ను ఎప్పుడూ లెఖ్ఖ అడగను. నా కొచ్చే జీతం నాది మాత్రమే కాదు. మన ఇద్దరిదీ. నీకిచ్చిన డబ్బు ఖర్చు ఐపోయిందనుకో, ఏమీ ఇబ్బంది పడకుండా నా జేబులోంచి తీసుకుంటూ వుండు. మనిద్దరం చక్కగా సఖ్యంగా, ప్రేమగా కొత్తజీవితం ప్రారంభిద్దాం.'

సుమనకి ఆనందంతో కళ్ళంబడి నీళ్ళు జలజలా రాలాయి. తృప్తిగా చిదాత్మ గుండెల మీద వాలిపోయింది.

కాసేపున్నాక టేబులు దగ్గర కూచుని ' నా మొగుడు వైడూర్యం ' అని కొత్త కథ రాయడం మొదలుపెట్టింది.

❖❖❖❖❖




❖❖❖❖❖

# ఖండ ఖండాంతరాలలో.......

\- **శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్**




| | | | |
|---|---|---|---|
| ఖండ ఖండాంతరాలలో | 1. ఇట త్రివేణి సంగమం | 2. శత సహస్ర శాఖల | 3. మతము మతము |
| ఖ్యాతి గొన్న భరతఖండమిది | ఘోరాఘ భగ్న కారకం | తనరుచున్న తరువిది | మధ్యన |
| జగ జగాల చరిత పుటలలో | బహు జాతుల సంగమం | దశానీక భాషల | మమతలతో వంతెన |
| పసిడి వన్నె నొంది | విశాల భావ ప్రేరకం | నిస్వనించు పికమిది | భాష భాష నడుమన |
| యున్నది, | ఈ ధరణి కర్మచారిణి | ఈ ధరణి తత్వరూపిణి | భావాలతో స్పందన |
| ఈ ధరణి పుణ్యచారిణి | క్షమయా ధరిత్రి రూపిణి | ఏకత్వ సాధ్యకారిణి | ఈ ధరణి ప్రేమచారిణి |
| గీతార్థసార బోధిని | ఇచ్చోట జన్మనొందుట | ఇచ్చోట జన్మనొందుట | నిస్వార్థ తత్వదాయిని |
| ఇచ్చోట జన్మనొందుట | ఇది ఎంతో పుణ్యఫలమట \|\| | ఇది ఎంతో పుణ్యఫలమట \|\| | ఇచ్చోట జన్మనొందుట |
| ఇది ఎంతో పుణ్యఫలమట \|\| | | | ఇది ఎంతో పుణ్యఫలమట \|\| |

జై భారత్, జై హింద్!

❖❖❖❖❖








❖❖❖❖❖

# దేశభక్తుడు

- శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

సీతకి అటు ఇటు నుంచుని ఇద్దరు యమకింకరులు ఆమె రెండుచేతులు పట్టుకుని బలవంతంగా లాక్కెడుతున్నారు. సీత రానని వాళ్ళనించి చేతులు విడిపించుకోటానికి శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఐనా వాళ్ళు ఆమెని బలవంతంగా లాక్కెడుతున్నారు. వాళ్ళనించి చేతులు గింజుకుంటూ ' నన్నెక్కడికి లాక్కెడుతున్నారు?' అని అడిగింది.

'నరకానికి. నువ్వు చచ్చిపోయావుగా?'

'ఐతే నరకానికెందుకు రావాలి? నేనే తప్పూ చేయలేదు. ఎవరికీ అన్యాయం చేయలేదు. అందరికీ ఎంతో సాయం చేసా. అందరికి ఉపకారాలు చేశాను గాని ఎవరికీ అపకారం చేయలేదు. ఇంకా నాకే అందరూ అపకారం చేశారు. ఎన్నో మంచిపనులు చేసాను. ఏపాపమూ ఎరగని నన్ను నరకానికా తీసికెడతారు? నే వెళ్ళాల్సింది స్వర్గానికి. నన్ను వదలండి.'

'నువ్వెన్ని మంచిపన్లు చేస్తే మాకేమిటి? దేముడిచ్చిన జన్మ సార్ధకత చేసుకోకుండా ఆత్మహత్య చేసుకున్నావు. ఆత్మహత్య మహాపాపం. ఇదే నువ్వు చేసిన పాపం. అందుకే నిన్ను నరకానికి తీసికెడుతున్నాం.'

'మీరెన్నిచెప్పండి, నేరాను. భూలోకంలో ఇంటోవాళ్ళు పెట్టే నరకబాధలు భరించలేకే కదా, ఆత్మహత్య చేసుకున్నాను? నా ఇల్లే ఓ నరకం. మళ్ళీ ఇంకో నరకానికి రావాలా? ఇంట్లోవాళ్ళు నా మాట విననప్పుడు, ఎవరికీ సఖ్యత లేనప్పుడు జన్మ సార్ధకత చేసుకోవడం ఎలా కుదురుతుంది?'

'అవన్నీ యమధర్మరాజుకి చెప్పుకో. జీవితం అన్నాక కష్టాలు, సుఖాలు అన్నీ అనుభవించాల్సిందే. నువు జీవితాన్ని నాశనం చేసావు. ఇప్పుడు నువు మాతో రావల్సిందే. లేకపోతే నిన్ను బలవంతంగా లాక్కెడతాం.'

'నన్ను వదలండి, నేను రాను. నా ఇంట్లోవాళ్ళు మనుషులు కారు. మానవత్వం తెలియని నరరూప రాక్షసులు. ఆ రాక్షసుల బారినుంచి తప్పించుకోడానికే చనిపోవాలనుకున్నాను. బలవంతంగా లాక్కెళ్ళకండి. నేనింకో నరకానికి రాను.......... రాను .............. రాను.......... మొండిక్కణ్ణించి.'

************************************

'అలా అంటే ఎలాగమ్మా? డాక్టర్లు నిన్ను డిస్చార్జ్ చేసారు. వారంరోజుల్నించీ ఆస్పత్రిలో స్పృహ లేకుండా వున్నావు. రెండ్రోజుల్నించి ఒకటే కలవరింతలు. ఇప్పుడంతా బాగుంది. డాక్టర్లు ఇంటికి తీసికెళ్ళమంటేనే కదా తీసికెడుతున్నాం? ఆస్పత్రిలో ఎన్నాళ్ళుంటాం? రా అమ్మా, ఇంటికి వెడదాం.' అంటోంది సీత మేనత్త సావిత్రి. ఇంకా సీత బాబాయ్, పిన్ని, సీతకిష్టమైన స్నేహితురాలు, హోమియో డాక్టర్ రజని సీతని బలవంతంగా కార్లో కూచోబెడుతున్నారు. సీతకంతా అయోమయంగా వుంది. తను చనిపోదామని రాత్రి నిద్రమాత్రలు మింగింది. తనను చెరోపక్క నుంచుని ఇద్దరు యమకింకరులు నరకానికి లాక్కెడుతుంటే 'నేనేం తప్పు చేసాను? ఈ పాపమూ ఎరుగని నేను నరకానికెందుకు రావాలి? స్వర్గానికే వెడతాను.' అని వాళ్ళనించి గింజుకోవడం......అయితే ఇదంతా వట్టిదేనా? నిద్రమాత్రలు

మింగాక తను చచ్చిపోలేదా? అయితే తను నరకానికెళ్ళలేదా? అరి భగవంతుడా! అయితే తను బతికిపోయిందా? ఆస్పత్రిలో చేర్చి అందరూ బతికించేసారా? అయితే మళ్ళీ ఆ కోపిష్టి, కర్కశ మొగుడిదగ్గర ఆ నరకంలో జీవితాంతం బతకవలసిందేనా? తనకి ఆ రాక్షస మొగుడినించి విముక్తి లేదా? సీత మూగగా, బాధగా రోదిస్తోంది. కారులో తీసికెడుతూ అందరూ ఏవేవో మాటాడుతున్నారు. ఏవో ప్రశ్నలడుగుతున్నారు. హోమియోడాక్టరు నీరజ పక్కనే కూచుని, వీపు మీద ఆప్యాయంగా చెయ్యేసి ఏదో అడుగుతోంది. కానీ తనేం మాట్లాడే స్థితిలో లేదు. సీత కళ్ళు మూసుకుని ఆలోచిస్తోంది. ఎవరేం మాట్లాడుతున్నా, ఎవరేం ప్రశ్నలడిగినా మౌనంగానే వుంది. సీతకి చాలా నీరసంగా కూడా వుంది. అది గ్రహించి నీరజ ఫ్లాస్కులో కాఫీ గ్లాసులో పోసి బలవంతంగా తాగించింది.

నీరజకి సీత గురించి, సీత భర్త, పిల్లలుతో సహా ఆ కుటుంబం గురించి బాగా తెలుసు. తన దగ్గరకి మొట్టమొదటిసారి ట్రీట్ మెంటుకి వచ్చినప్పుడు అన్నీ అడిగి తెలుసుకుంది. హోమియోలో మందులివ్వాలంటే రోగుల చరిత్ర అడగక తప్పదు. అందుకే సీత మనస్తత్వం బాగా తెలుసు నీరజకి. సీతకి విపరీతమైన తలనెప్పి. అప్పటికే ఎంతోమంది డాక్టర్ల దగ్గిరకి వెళ్ళింది. ఎన్నో వేలరూపాయలు ఖర్చు పెట్టింది. అందరూ ఏమీ లేదన్నారు. అందరి దగ్గరా అయ్యాక, ఎవరో హోమియోలో ప్రయత్నించమంటే అప్పుడు తనదగ్గరకి వచ్చింది. హోమియోలో వైద్యం మొదలు పెట్టేముందు రోగి మానసిక పరిస్తితి, కుటుంబం గురించి తెలుసుకోవలసి వస్తుంది. ఆమెకి టెన్ షన్ హెడ్ ఏక్. ఇంగ్లీష్ డాక్టర్లయితే చేతకాకో, తెలియకో ఏమీ చెయ్యలేనప్పుడు నీది సైకలాజికల్ ఫీలింగ్ అని చెప్పేస్తారు. కొన్నిటికి హోమియో వైద్యం లోనే తగ్గుతాయి. సీత తనదగ్గరకి ట్రీట్ మెంట్ కి వచ్చినప్పుడల్లా నిరాశగా మాట్లాడడం, బతకాలని లేదని, ఆత్మహత్య చేసుకుంటానని అంటుండేది. డిప్రెషన్ పోగొట్టడానికి మందులిచ్చేది. ఎన్నోసార్లు ధైర్యం చెప్పేది నీరజ. అలా ఇద్దరికీ మంచి సాన్నిహిత్యం ఏర్పడింది. సీతకి ఎంత ధైర్యం చెప్పినా, ఏదో సామెత చెప్పినట్లు, గుర్రాన్ని చెరువుదాకా తీసికెళ్ళగలం గాని నీళ్ళు తాగించలేం కదా. 'చక్కగా నువ్వు పెద్ద పండితురాలివి, కవయిత్రివి, ఎంతో అందమైన దానివి, నీకేం తక్కువ? సమస్య వస్తే ధైర్యంగా ఎదుర్కోవాలి, ఎంతో ఉత్కృష్టమైన మానవజన్మ చరితార్థం చేసుకోవాలి, పిరికిదాన్లా ఆత్మహత్య చేసుకుంటావా? ఎవరివల్ల నీకింత మనస్తాపం కలిగినా భగవంతుడిని ధ్యానం చేసుకో. నీ ఆలోచనలు మళ్ళించుకుని నలుగురికీ సాయపడు.' అని చెబుతూనే వుంది. కానీ పైకి ధైర్యంగా కనిపించినా సీత భర్త నరసింహం ప్రవర్తన వల్ల నీరజ చెప్పేవన్నీ వృధా అనిపించాయి.

సీత భర్త నరసింహమూర్తి పేరుకి తగ్గట్టే చీటికీ మాటికీ కోపం తెచ్చుకుంటూ ఉగ్రనరసింహావతారం ఎత్తుతాడు.

నరసింహం తండ్రి మిలటరీ ఆఫీసరు. నరసింహం బాబాయి కొడుకు పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం చెందాడు. నరసింహం కూడా మిలటరీలో చేసి రిటైరయ్యాడు. వీరచక్ర పురస్కారం కూడా వచ్చింది. నరసింహానికి ఒక కూతురు. పెళ్ళయి ఢిల్లీలో వుంటోంది. ఇరవైయారేళ్ళ కొడుకు ప్రతాప్ ని కూడా మిలటరీలో చేర్పించాడు. సీతకస్సలు ఇష్టం లేదు కొడుకు మిలటరీలో చేరడం. నరసింహానిదో మూఢభక్తి. దేశం కోసం త్యాగం చెయ్యాలంటాడు. ఆ మహానుభావుడికి కుటుంబశ్రేయస్సు కన్నా దేశశ్రేయస్సే ముఖ్యం. యుద్ధానికి వెడితే ప్రాణానికి తెగించి వెడతారు. ప్రాణం పోతే దేశం కోసం ప్రాణాలర్పించి వీరమరణం చెందాడని కొనియాడతారు. ఏది ఏమైనా తన కొడుకు వీరమరణం చెందడం సీతకిష్టం లేదు. కాళ్ళావేళ్ళా పడి బతిమాలుకుంది, కొడుకుని ఆర్మీలో చేర్పించవద్దని.

దేశం కోసం యుద్ధంలోకి మంత్రుల పిల్లలు, సినిమా హీరోల పిల్లలు, బడావ్యాపారస్తుల పిల్లలు వెళ్ళరేం? వాళ్ళు, వాళ్ళ పిల్లలు కట్టుదిట్టమైన భద్రతావలయంలో చాలా సురక్షితంగానే వుంటారు.

ఈ మంత్రులందరూ స్వాతంత్ర్య దినోత్సవాలకి మాత్రం దేశం గురించి ఆర్భాటంగా ఉపన్యాసాలిస్తారు. కానీ వాళ్ళకి దేశభక్తి మచ్చుకైనా వుండదు.

ఇక సినిమా హీరోలైతే సినిమాల్లో మటుకు వీరలెవెల్లో దేశం కోసం ఉపన్యాసాలిస్తారు. నీతిపాఠాలు చెబుతారు. అతిమంచివాళ్ళు గానూ నటిస్తారు. మామూలుగా తెలుస్తుంది వాళ్ళు హీరోలు కాదు, జీరోలని. మరి దేశమంటే ఎవరు? దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్నారు రాయప్రోలు. ఈ దేశం ఎవరిది? అందరిదీ కాదా? అందరికీ సమాన (జ) బాధ్యత లేదా? దేశం కోసం ఎవరేం పాటు పడుతున్నారు? ఎక్కడో మనలాంటి వాళ్ళం తప్ప?

మీ బాబాయి కొడుకు కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయాడు. మీ పిన్ని ఏడవని రోజు లేదు. ఏమన్నా అంటే ఆవిడని వీరమాత అని కొనియాడతారు. బిరుదులూ ఇచ్చారు. సన్మానాలు చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించాడని వీరజవానంటూ శ్రద్ధాంజలి ఘటించారు.

దేశం కోసం ఎంతో త్యాగం చేసి యుద్ధారంగానికి వెళ్ళడం గొప్పతనమే కావచ్చు. మంచిపనే కావచ్చు. కానీ నాకంతటి ఉత్తమమైన స్వభావం లేదు. నా కొడుక్కి అటువంటి పరిస్థితి రాకూడదు. నేనొక్క క్షణం వాడిని విడిచి బతకలేను.' అంటూ ఎంతో ప్రాధేయపడింది. కానీ నరసింహం సీత మాట వినలేదు. నాకు నా దేశం ముఖ్యం. నా దేశం నందనవనంలా వుండాలి అంటాడు ఆ మూఢదేశభక్తుడు. కాని అందరికీ ఆ ఆలోచన వుండద్దూ?

'మీకే కాదు, నాకూ నా దేశం అంటే చాలా ఇష్టం. నేనూ నా దేశాన్ని ప్రేమిస్తాను. ఈ భారతదేశంలో జన్మించినందుకు గర్విస్తున్నాను. దేశం కోసం అందరూ పోరాడాలి. ఒకప్పుడు దేశం కోసం ఎంతోమంది పోరాటాలు చేసారు. ఎన్నో త్యాగాలు చేసారు. అప్పుడు దేశభక్తి అందరిలోను నరనారానా జీర్ణించుకు పోయేది. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. దేశంలో ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయి. హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, దొంగతనాలు, దోపిడీలు, రోడ్డు ప్రమాదాలు, అసభ్యకరమైన సినిమాలు, హింసాత్మకమైన టి.వి. సీరియల్సు, ఇవి చాలవన్నట్లు ఇంటర్నెట్ లోనూ, సెల్ ఫోన్ల లోను అసభ్యకరమైన వీడియోలు, టెక్నాలజీ అభివృద్ధి పేరుతో దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఎవరూ రూపు మాపాలని ప్రయత్నించరు. ఎవరికీ సమాజ బాధ్యత గాని, దేశభక్తి గాని లేదు.'

'అలా అని, ఎవరూ పట్టించుకోవటల్లేదని, మనమూ నాకెందుకని ఉరుకుంటే దేశాన్ని ఎవరు రక్షిస్తారు?'

ఎంత చెప్పినా వినకుండా కొడుకుని యుద్ధానికి పంపాడు. ఎప్పుడన్నా కొడుకు ప్రతాప్ వస్తే ఆనందపడిపోతుంది. ఇష్టమైన వంటలన్నీ చేసి దగ్గరుండి కబుర్లు చెబుతూ ప్రేమగా తినిపిస్తుంది. ఈలోగా మంచి సంబంధం వస్తే నందినితో వివాహం అయింది. కొడుకు, కోడలు ఆరునెలలు సంతోషంగా వున్నారనుకుంటే పాకిస్తాన్ వాళ్ళు ఇండియా సరిహద్దుల్లోకి దండెత్తారు. వెంటనే ప్రతాప్ వెళిపోయాడు. కోడలు పుట్టింటికెళిపోయింది. కూతురు, అల్లుడు ఢిల్లీలో వుంటున్నారు. అమెరికా చాన్సొస్తే తండ్రి మన మాతృదేశం విడిచి ఎక్కడికీ వెళ్ళద్దన్నాడు.

ఇక ఇంట్లో వున్నది ఇద్దరే అయినా ఆయనంటే చచ్చేంత భయం. ఇంట్లో మిలటరీ రూల్సన్నీ పెడతాడు. ఇల్లెప్పుడూ అతిశుభ్రంగా వుండాలంటాడు. అయిదింటికల్లా నిద్ర లేవాలి. నరసింహం కాసేపు వాకింగ్ కి వెడతాడు. ఆరుగంటలకల్లా కొలత ప్రకారం వేడి వేడి కాఫీ ఇవ్వాలి. మళ్ళీ ఆ కాఫీలో పొరపాటున తొరక వుండకూడదు. అప్పుడు ఆ భీకరరూపం మరింత

భయంకరంగా మారుతుంది. సీత భయంతో విలవిలలాడి పోతుంది. ఇంక తలనెప్పి ఎక్కువైపోయి, ఏపనీ చేయలేక మరిన్ని తిట్లు తింటుంది ఆ భీకరరూపం వల్ల. పడుకున్న పక్క దగ్గర్నించి నీటుగా వుండాలి. ఏమాత్రం పొరబాటు జరిగినా అరుపులు, కేకలు. అసలే భారీకాయం. బట్టతల, పెద్దకళ్ళు, బుర్రమీసాలు. చూసేవాళ్ళకి ఏ సింహాన్నో, పులినో చూసినట్లే వుంటుంది.

ఉదయం కాఫీ తాగడం దగ్గర్నించి, రాత్రి పడుకునేదాకా ఆయనగారి ఘీంకారాలు వినిపిస్తూనే వుంటాయి. రోజువారీ పనుల్లో ఏమాత్రం తేడా వచ్చినా సీతమీద అరుపులు, కేకలు తప్పవు. సీత పొద్దున్నే కాఫీ ఇచ్చేసి, కాసేపు పూజలో కూచుంటుంది. పూజలో వున్నంతసేపూ సీతనేమీ అనడు. అదే సీతకి కొంచెం ఊరట సమయం. అందుకే మొగుడనబడే ఆ సింహానికి కావలసినవన్నీ అమర్చేసి, పూజలో కొంచెం ఎక్కువసేపు గడుపుతుంది. అదీ ఆ కాసేపే. ప్రస్తుతం వాయిదా వేసుకున్న కోపాన్ని తరవాత కొనసాగిస్తాడు. ఆ సింహం అన్నవన్నీ మౌనంగా భరించడం తప్ప తనగోడు వినేవాళ్ళే లేరు. కూతురు కూడా తండ్రినే సపోర్టు చేస్తుంది.

'ఆయన పెద్ద ఆర్మీ ఆఫీసరు. మహావీరచక్ర బిరుదాంకితుడు. ఆయనకన్నా నీకెక్కువేం తెలుసమ్మా? నాన్నగారి మాట విను.' అంటుంది.

తనకి ఆడబడుచు, ఆయనగారి అప్పగారైన రాజ్యలక్ష్మి కూడా అలాగే మాట్లాడుతుంది. ఇక తన బాధనర్థం చేసుకునే వారెవరూ లేరు. ఒంటరితనం అనుభవిస్తోంది. ఎందుకో, ఎక్కడ లోపం వుందో అని తన రూపాన్ని నిలువెత్తు అద్దంలో చూసుకుంది. ఏకోణం లోంచి చూసినా తనకేం లోపం కనిపించలేదు. 'ఎంతందంగా వున్నావే సీతా!' అని తనకి తనే మురిసిపోయింది. 'మరి, ఆ మొగుడుసింహానికెందుకు నచ్చలేదు? అస్తమాను అరుస్తాడు.' బాధగా అనుకుంది. 'అవునులే, అందాన్ని ఆస్వాదించే యోగం కూడా వుండాలి. దేశాన్ని ప్రేమిస్తాడు గాని, పెళ్ళాన్ని ప్రేమించలేని మూఢదేశభక్తుడు. ఏం, దేశంలో తనులేదా?'

ఇంతలో 'సీతా!' అని సింహం గట్టిగా అరవడంతో పరుగులాంటి నడకతో పైనించి మెట్లుదిగి కిందకి వచ్చింది సీత హడిలిపోతూ.

'ఏమిటే, ఇక్కడ వీణ అడ్డంగా పెట్టి వెళిపోయావు? సోఫాలో ఆ పాతగుడ్డేంటి? ఛీ, ఛీ! ఇల్లు నీట్ గా వుంచాలని తెలీదా? నాకు టీటైమ్ అయింది. మొగుడికి టీ ఇవ్వాలన్న ధ్యాసేమైనా వుందా?'

సీత వీణ వాయిస్తుంది. వాయిద్దామని తీసింది. బట్టతో తుడుస్తుంటే తీగ తెగింది.ఇంకో కొత్త తీగ వెయ్యడానికి పైకి వెళ్ళింది. డ్రస్సింగ్ టేబుల్ సొరుగులో వున్న తీగ తియ్యడం మర్చిపోయి, అద్దం కనబడగానే, స్త్రీసహజమైన లక్షణంతో అద్దంలో తన అందం చూసుకుని మురిసిపోయింది. ఆ మురిపెం కాసేపన్నా లేకుండా గమ్మున కిందకి దిగొచ్చి, వీణ దాచేసి, సోఫాలో వున్న పాతబట్ట తీసేసింది. సింహానికి చాయ్ కలుపుతుండగా తన స్నేహితుడు విక్రమ్ సింగ్, అతని భార్య బాదామి ఆదుర్దాగా వచ్చారు. వాళ్ళబ్బాయి సుర్జీత్ సింగ్ కూడా ఆర్మీలోకి వెళ్ళాడు. ఆయన కూడా నరసింహంతో పాటు ఆర్మీ ఆఫీసరుగా చేశాడు. అందరికీ టీ ఇచ్చింది. వాళ్ళకి తెలుగు రాదు. కాని అర్థమౌతుంది. వాళ్ళబ్బాయిని, తన కొడుకుని పాకిస్తాన్ వాళ్ళు బంధించారట. ఇంక మిగిలిందేం వినబడలేదు. వాళ్ళు మాట్లాడుతూంటే కొంచెం కొంచెం అర్థమైంది. వాళ్ళకి టీ ఇచ్చి గమ్మున పైకెళ్ళి..........సీసాలో వున్న నిద్రమాత్రలు మింగేసింది.

తరవాత యమకింకరులు తనని నరకానికి తీసికెడతాననడం, తను ఇప్పుడున్నది నరకంలోనే, మళ్ళీ ఇంకో నరకానికి రాను, తనే తప్పూ చెయ్యలేదనడం, యమకింకరులు తనని లాక్కుపోవడం అంతా గుర్తుకు వచ్చింది.

హోమియోడాక్టరు నీరజకీ సీత పడే బాధలు, తన మానసిక సంఘర్షణ అన్నీ గుర్తుకు వచ్చాయి. కారులో ఎవరో అంటున్నారు.

'ఆత్మహత్య మహాపాపం. ఆత్మహత్య చేసుకున్నవాళ్ళ ఆత్మలు ఏలోకానికి వెళ్ళకుండా మధ్యలో వేళ్ళాడతాయి. వాళ్ళ జీవితకాలం వయసు ముగిసేవరకు వాళ్ళ ఆత్మలు ఇంట్లోవాళ్ళని ఏదోరూపంలో పట్టి పీడిస్తాయి. వాళ్ళ తరవాత జన్మ కూడా అక్కడినించి మొదలవుతుందిట. అయినా చచ్చేమి సాధిస్తారు? బతికుండి అందరికీ ఉపయోగపడుతూ, భగవన్నామం చేసుకుంటూ జన్మ సార్ధకత చేసుకోవాలి.' కారులో ఎవరో నీతివాక్యాలు వల్లిస్తున్నారు.

కళ్ళు మూసుకుని మాగన్నుగా నిద్రలో వున్న సీతకి ఆ మాటలు వినిపించాయి.

సీత బాధగా అనుకుంది. జీవితం సంతోషంగా జీవించాలని అందరికీ వుంటుంది. ఎవరూ కావాలని ఆత్మహత్య చేసుకోవాలని అనుకోరు. మొగుడుసింహం, రాబంధువులు పెట్టే బాధలవల్ల ఎటూ దిక్కుతోచని పరిస్థితిలో ఏమీ చేయలేక, వాళ్ళ మాటలకి విలువివ్వక, మానసిక స్థితిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటారు.

ఇంతలో ఇల్లొచ్చింది. 'మెల్లగా దిగమ్మా.' అంటూ సీతని ఒకవైపు నీరజ, ఇంకోవైపు ఆడపడుచు రాజ్యలక్ష్మి కారులోంచి పట్టుకుని దింపారు. ఇంట్లోకి రాబోతుంటే గుమ్మంలోకొచ్చి కొబ్బరికాయ దిష్టి తీసి పడేసింది మరదలు జయంతి.

'రా వదినా!' అంటూ లోపలికి తీసికెడుతూంటే గుమ్మంలో బొర్రమీసాలతో నుంచున్న సింహాన్ని చూసి బెదిరిపోయి మళ్ళీ రానని గొడవ చేసింది. 'నా కొడుకేడి? బతికేవున్నాడా?' అంది సీత బెదురుగా.

బాదామి ఆప్యాయంగా బుజం మీద చెయ్యి వేసి వచ్చీరాని తెలుగులో 'నువ్వు ఏమీ పరేషాన్ పడకు సీతా! మన బాబు, మీ నబాబు క్షేమంగా వుండారు. పాకిస్తాన్ సైనికులని తరిమి తరిమి కొట్టి, మన దేశాన్ని రక్షించారు.' అంది.

లోపలికి తీసికెళ్ళి మంచం మీద పడుకోబెట్టారు. తమ్ముడు శేఖర్ లోపలికొచ్చి 'అక్కా! బావగారు చాలా మంచివారక్కా. నువ్వు ఆస్పత్రిలో వున్న ఈ పదిరోజులు నీకోసం, దేశం కోసం ఎంతో బాధపడ్డారు.' అన్నాడు కొంచెం శాంతపరచడానికి.

సీతకి చిర్రెత్తుకొచ్చింది తమ్ముడి మాటలకి వున్న మత్తంతా దిగిపోయి, ఆవేశంగా, 'నోర్ముయ్యిరా బడుద్ధాయ్! మీ బావ మంచితనం నువ్వు కాదు చెప్పడం. ఒక మగాడి మంచితనం భార్య దగ్గిర తెలుస్తుంది. దేశభక్తుడు దేశాన్ని ప్రేమించడమే కాదు, భార్యని కూడా ప్రేమించాలి. 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్!' అంటూ దేశాన్ని ప్రేమించే దేశభక్తుడికి, భార్యని కూడా ప్రేమించాలి, భార్యంటే కూలిమనిషి కాదు, బానిస కాదు, దేవత అని తెలుసుకోవాలి.'

'నన్ను క్షమించు సీతా! నిన్ను బాధపెట్టాను. నీ మనసు నొప్పించాను. నేను మనబాబు గురించి ఎంతో ఆవేదన చెంది ఆ కోపం నీమీద ప్రదర్శించాను. మన బాబు, విక్రమ్ సింగ్ కొడుకు సుర్జీత్ సింగ్ యుద్ధంలో పాల్గొని పాకిస్తాన్ నించి మన దేశాన్ని రక్షించారు. ఎల్లుండి రిపబ్లిక్ డే రోజున ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా బిరుదు, సన్మానం అందుకోబోతున్నారు.'

ఆరాత్రి అన్నీ మర్చిపోయి సీత ప్రశాంతంగా నిద్రపోయింది.

రిపబ్లిక్ డే రోజున కొడుకు ప్రతాప్ ని 'అశోక్ చక్ర', సుర్జిత్ సింగ్ ని 'కీర్తిచక్ర" బిరుదులతో భారతదేశ ప్రభుత్వం సత్కరించింది.

'సారే జహాం సె అచ్చా, హిందూసితాం హమారా
హమ్ బుల్ బులే హైం ఇస్ కే, ఏ గుల్ సితాం హమార హమారా ||
జైహింద్.

❖❖❖❖❖

# అమ్మను నమ్మితి

-- శ్రీ మల్లికేశ్వర రావు కొంచాడ, మెల్బోర్న్

నా మనమ్మున సువాక్కును నిల్పిన వాగ్దేవిని నమ్మితి
నిర్మల నా హృదయమ్ము నీదుగ చేసిన ఉమాసుతుని నమ్మితి
కమ్మని కళనిమ్మని యడిగిన కావ్యమ్ము చదువుకొమ్మని
యానతినిచ్చిన చదువుల తల్లిని నమ్మితి
కవితాస్త్రాలయ కథలు కథనాలు కవితల కవనాలు
కొమ్మలు గల కావ్యకన్యను నమ్మితి
ప్రవాసమ్మున తెలుగు భాషను ప్రవాహమ్ముగా
సమాచరించమన్న నీ ఆనతి నమ్మితి
సమ్మతిగ గెలుపొందిన నా హితులను నమ్మితి
పార్వతీ పరమేశులంటి జననీజనకుల నమ్మితి
అడగక నాకిచ్చిన బంధు పరివారము నమ్మితి
నా హృదిని మంచి భావమ్ముతో ముంచెత్తి
వాగ్భూషణమిచ్చిన అంబను నమ్మితి
కలుపు లేని మంచి తలపుల నిచ్చి
మది పులకింపుల గిలిగింతలు కలిగించిన
అమ్మ భారతీ నిన్ను సదా నమ్మితి

❖❖❖❖❖




Happy Independence Day

## దేశభాషలందు....

- **శ్రీమతి స్నేహలత మురళి పారుపూడి**

**(గిడుగు రామమూర్తి గారి మునిమనుమరాలు)**

దేశభాషలందు తెలుగులెస్స అని ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని అనేక రకాలుగా ప్రశంసలందుకున్న మన తెలుగు భాష, వన్నెల చిన్నెలతో మురిపించే మన తెలుగు భాష, అనేక వాగ్గేయకారుల కళలలోంచి జాలువారిన మన తెలుగు భాష.పద్యాలతో, పద కవితలతో అలరారిన మన తేటనైన తెలుగు భాషకి కూడా తెగులుపట్టి గతి తప్పి ఒక అసహజ మార్గంలోకి ఒకప్పుడు వెళ్ళింది. అంటే మీరు నమ్ముతారా .,

నమ్మాలి. ఒక పచ్చనిచెట్టుకు తెగులు పట్టి చెట్టు ఎండిపోయి నేలకి ఒరగవచ్చు. కొన్ని గ్రామాలకి గ్రామాలు సునామీలో లేదా ప్లేగులాంటి భయంకర అంటువ్యాధులు సోకి తుడుచిపెట్టుకొని పోయిన దాఖలాలు మన చరిత్రలో వున్నాయి. మరి ఒక భాషకి కూడా అలాంటి పరిస్థితే వచ్చి దాని ఉనికిని పోగొట్టుకొనే పరిస్థితి దాపురిస్తుందని ఎవరైనా ఊహించగలరా !

అలాంటి పరిస్థితి మన తెలుగు భాషకి వచ్చింది. మనిషికి మనిషికి వారధిలాగ వుండవలసిన భాష ఒక మనిషి మనోగతాన్ని మరొక మనిషికి అర్థమయ్యేలా చెయ్యవలసిన భాష పక్కదారి పట్టి గ్రాంధికమనే సంకెళ్ళలో చిక్కుకునింది. ప్రజల ఆర్తిని తీర్చే తీయని సెలయేరు వంటి భాష ప్రజలకు దూరమై కేవలం పండితులకే పరిమితమై సామాన్యునికి చేరువ కాలేకపోయింది. పండితుడికి, పామరుడికి మధ్య పెద్ద అగాథం లాగ నిలిచిందంటే ఈ తరం వారికి అర్థం కాకపోవచ్చు. కాని ప్రతి తెలుగువాడు ఈ చిత్రమైన చరిత్రను తెలుసుకోవాలి.

మనిషి భాషని ఎందుకు నిర్మించుకున్నాడు అని ప్రశ్న వేసుకుంటే అందరూ అంగీకరించేది ఒకరి భావాలు మరొకరికి చేరవేసుకొని ఆనందంగా, సులభంగా జీవించడానికి.

గ్రాంధికంలో వ్రాసేవాడే అసలు సిసలైన పండితుడు. అదే నిజమైన తెలుగు భాష అనే దృక్పథంలో వున్న చాందసవాదులు ఏలే రోజులవి. అలాంటి వారిని గడగడలాడించి మీరు భాషపట్ల నడుస్తున్న తీరు తప్పు అని వారిని నిలదీసి నిజాన్ని వారిచేతే ఒప్పించి, గ్రాంధిక భాష శృంఖలాలు విడగొట్టి వ్యవహారిక భాషని ప్రజలకందించిన 20 వ శతాబ్దపు పితామహుడిగా పిలవబడ్డ మహనీయుడు శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులు.

గిడుగువారు మంచి మానవతావాది. సత్యాన్ని నిర్భయంగా చెప్పగలిగే ధీశాలి. తాను నమ్మింది ధైర్యంగా ఆచరించి చూపిన కర్మయోగి. ఆనాటి కాలంలోనే వందేళ్ళముందు జీవితాన్ని గురించి ఆలోచించిన వ్యక్తి. సున్నిత మనస్కుడు. అంటరానితనం, కన్యాశుల్కం మొదలైన అనాచారాలకి వ్యతిరేకి. కొండ కోనల్లో జీవించే సవరల గురించి తపనపడి వారి భాషకు లిపిని కనిపెట్టి వారి జీవితాలలో వెలుగులు నింపిన మానవతా మూర్తి.

ఒరిస్సా రాష్ట్ర ఏర్పాటులో కొన్ని తెలుగువారి గ్రామాలు అన్యాయంగా ఒరిస్సా రాష్ట్రంలో కలవడం వారికి సతరామా ఇష్టంలేక శక్తివంచన లేకండా పోరాడి రాజీపడడం ఇష్టంలేక రాజీవారిని వ్యతిరేకిస్తూ ఇల్లు వాకిలి విడిచి రాజమండ్రి వచ్చి వారి కుమారుని ఇంటిలో స్వర్గస్థులయ్యారు.

నేను గిడుగువారి వంశంలో పుట్టడం వారికి ముని మనుమరాలినవ్వడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. వారికి నలుగురు కొడుకులలో మూడవవారైన గిడుగు రాందాసుగారి తనయుడైన కీ॥శే॥ శ్రీ గిడుగు రాజేశ్వరరావుగారి (ప్రముఖ రచయిత, కవి) తనయనైనందుకు నాది నాలుగవ తరం. వారిని చూసే అదృష్టం కలగనందుకు విచారిస్తూ వుంటాను.

మా నానమ్మ స్వయాన వారి కోడలు (గిడుగు చెల్లాయమ్మ) వారి గురించి ఎన్నో ముచ్చట్లు చెబుతూ వుండేది. వారు చాలా స్ఫురద్రూపి అట. కోపం ఎంత తొందరగా వస్తుందో అంత తొందరగా తగ్గిపోయేదట. ఇంట్లో పిల్లలతో, మనవళ్ళతో చాలా సరదాగా వుండేవారట. తరచూ ఇంటికి అలనాటి కవులు, పండితులు ఉదాహరణకు దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, మల్లంపల్లి, పురిపండ అప్పలస్వామి నాయుడు మొదలైనవారు వచ్చి గురు భావనతో వారిని కలిసి వెళుతూ వుండేవారట. తాను (చల్లాయమ్మ) చిన్నప్పుడే పెళ్ళి అయి వీరింటికి కోడలిగా వచ్చి వారి ప్రోద్భలంతోనే బడికి వెళ్ళేదట. కోడలిని స్కూలుకు పంపిస్తున్నారని అందరు బుగ్గలు నొక్కుకునేవారట.

తాను ఒకరోజు పాటపాడగా విని సంగీత మాష్టారుని ఇంటికి పిలిచి కోడలికి సంగీతం నేర్పించారట. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. తాను నమ్మినదానిని ఆచరించడంలో సంఘ వ్యతిరేకత వున్నా చాలా మొండిగా ప్రవర్తించేవారట. వీరి ఆశయాలకి అనుగుణంగా వారి సతీమణి అన్నపూర్ణమ్మ సహకారం చెప్పుకోదగ్గది. వారికి మంచి ధారణ శక్తి వుండేదట.

సవరలకి వారంటే ప్రాణం. వారిలో అలనాడు బెహర అనే సవర యువకుడు కలెక్టరయ్యాడని నానమ్మ చెప్పేది. ఇలా వారి గురించి చెబుతూ పోతూ వుంటే ఎన్నో సంఘటనలు కో కోల్లలు. వారికి గిడుగు వారమొకరమే కాదు వారసులము, ప్రతి తెలుగువాడు వారసుడే. ఈ తరం ప్రతిబిడ్డా వారికి మునిమనుమలే. వారి ఆశయాలని మోసుకెళుతూ భాష పట్ల ప్రేమను పెంచుకొనే ప్రతి నేటి తరం వారు వారి వారసులే. వారి ఆశయాలని ఆగకుండా ముందుకు తీసుకెళదాం. మన భాషను కాపాడుకుందాం. మన పిల్లలకు తెలుగు నేర్పిద్దాం. ప్రపంచంలో ఎక్కడవున్నా మన ఉనికిని చాటుదాం. తెలుగులోనే మాట్లాడుదాం.

జై తెలుగు తల్లి

❖❖❖❖❖

సేకరణ: శ్రీమతి విజయ గొల్లపూడి



## ఒక శ్లోకం నేర్చుకుందామా - oka SlOkam nErcukundAmA

| | |
|---|---|
| సరస్వతి నమస్తుభ్యం | saraswati namastubhyam |
| వరదే కామరూపిణి | varadE kAmarUpiNi |
| విద్యారంభం కరిష్యామి | vidyArambham karishyAmi |
| సిద్ధిర్భవతుమే సదా | siddhirbhavatumE sadA |
| పద్మపత్ర విశాలాక్షీ | padmapatra viSAlAkshI |
| పద్మ కేసరవర్ణినీ | padma kEsaravarNinI |
| నిత్యం పద్మాలయాం | nityam padmAlayaaM |
| సామాంపాతు సరస్వతి | sAmAMpAtu sarasvati |
| భగవతి నిశ్శేష | bhagavati niSSEsha |
| జాడ్యాపహా | jADyApahA |


❖❖❖❖❖

వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్య శ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్న పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

❖❖❖❖❖

# అక్షర జ్ఞానము

**-శ్రీ సత్యా వేదాంతం, సిడ్నీ**




అక్షరాభ్యాసం మన తెలుగు వారి మరియు దక్షిణ భారత హిందూ సంప్రదాయం. నాటి నుండే మనము 'ఓం నమః శ్శివాయః సిద్ధం నమః' అని వ్రాయటం ప్రారంభించి అక్షరాలు, పదాలు మరియు వాక్యాలతో భావ వ్యక్తీకరణ చేయగల్గుతున్నాము.

మనకి అక్షర జ్ఞానాన్ని అందించిన తల్లి దండ్రులకు, గురువులకు వందనములతో రెండు పద్యాలు :

అక్షరమ్మునైన ననువుగా నేర్పిన
గురువు ఋణము దీర్చు కొరకు చూడ
వస్తువేది లేదు వసుధపై యత్నింప
తెలిసి మెలగ మేలు తెలుగు బాల.

కష్టబెట్టబోకు కన్న తల్లి మనస్సు
నష్టబెట్టబోకు నాన్న పనులు
తల్లిదండ్రులన్న దైవసన్నిభులురా
లలిత సుగుణజాల తెలుగుబాల!

మనకి అక్షరాలు, పదాలు తెలియక పోతే ఈ పద్యాలను చదువలేము. ఆధునిక విద్యా విధానంలో చదవటం అంటే ఏమిటి, చదవటం ఎలా నేర్చుకోవచ్చు అనే అంశాలు గమనిస్తే కొందరు విద్యార్థుల దృష్టిలో చదవడం అనేది క్రింది విధాలుగా గ్రహించబడింది.

1. అక్షరాలను, పదాలను గుర్తించి శబ్దాలను పలకడము
2. పదాలను, వాక్యాలను చదివి అర్థం చేసుకోవడము
3. వ్యాకరణము ద్వారా వాక్య నిర్మాణము చేయ గల్గడం
4. ముద్రించబడిన వాక్యము లోని సందేశాన్ని అర్థం చెసుకోవడం

నిజానికి మనం అక్షరాలను, పదాలను, వాక్యాలను చదవడం అనేది వాటి అర్థం మరియు సందేశం తెలుసుకోవటానికే. మనం ఎలా చదువుతామో క్రింది ఉదాహరణలను బట్టి గమనిస్తే

1) 239754877895723
2) ఎగడబలహరనశ తఆఞ
3) 4 ఒ9 ల 97గస8
4) అక్షరము
5) అచ్చులంత మందు నలరు చుండెడి భాష

మనకు తెలియని చిహ్నలను, పదాలను మన మెదడు గుర్తు పెట్టుకోలేదు. మనం ' 4) అక్షరము ' ను తేలికగా చదువగలిగామంటే అందుకు కారణం ఆ పదం మన పూర్వ అనుభవంలో ఉండటం మరియు ఆ పదం యొక్క అర్థం మనకు తెలియడమే. దీనిని బట్టి మనం చదవడానికి అక్షరాలు, పదాలు, వాటి శబ్దాలతో పాటు వ్యాకరణము మరియు ఆ పదాల అర్థము, పూర్వ అనుభవము అవసరము అని తెలుస్తోంది. వీటిలో యే అంశము అయినా తెలియనపుడు ఆ వాక్యము యొక్క సంపూర్ణ సందేశము తెలుసుకొనే అవకాశము తగ్గవచ్చు.

సందేశాన్ని చదివే క్రమంలో మనము మొదట అక్షరాలను గుర్తించి, తరువాత పదాలను, వాక్యాలను చదువవచ్చు. లేదా మొదట సందేశాన్ని అంచనా వేసి, మన అంచనాని సరిచూసుకునేందుకు వాక్యం లోని ముఖ్య పదాలను చదువవచ్చు. అలాగే కొన్నిసార్లు ఈ రెండు పద్ధతులనూ ఒకేసారి వాడవచ్చు. ముఖ్యంగా వాక్య సందేశాన్ని గ్రహించటంలో అక్షర జ్ఞానము అవసరము.

అక్షర జ్ఞానము నకు మనము అర్థాన్ని గమనిస్తే, క్షరము అనగా నశించునది అనీ, అక్షరము అనగా స్థిరమైనది అనీ నిఘంటువు నిర్వచనము. అక్షరము నకు బ్రహ్మము, ముక్తి అనే పర్యాయ పదాలు కూడా ఉన్నాయి. అంటే అక్షర జ్ఞానము అనగా బ్రహ్మ జ్ఞానము అనీ, స్థిరమైన శాశ్వతమైన బ్రహ్మ జ్ఞానాన్ని పొందడానికి అక్షరాలు సాధనాలనీ గుర్తించవచ్చు. అందుకేనేమో అక్షరాభ్యాసం రోజున 'ఓం నమః శ్శివాయః సిద్ధం నమః' అని వ్రాయించి అక్షరమైన ఓంకార జ్ఞానాన్ని మన పెద్దలు మనకు అందించేది.

**The past, the present, and the future, all that was, all that is, all that will be is om**

# ఓం






## సంగీతమే.....

- శ్రీమతి ఉషా శ్రీదేవి

**సం** గీత సామ్రాజ్య సింహాసనారూఢ సంపన్నమైన నీ
**గీ** తార్థమే , నాకు భగవదనుగ్రహమై, అగణిత ఘన
**త** పశ్శక్తియుత మహిమాన్వితమై, సత్ప్రవర్తనానురక్తమై,
**మే** లైన భక్తిరస భావయుతమై, నీ దివ్యగళసీమాలంకృతమై ,


**నా** దేల భావనాకార మనోహర మధుర రసప్లావితమై,
**స** లలితమై, సప్తస్వర ప్రభాసితమై, సంపూర్ణ మణి తేజమై, నా స
**ర్వ** స్వమైన రామభక్తి సాగర సంకేతమై, ఘన సంభావనై, అది నా
**స్వం** తమై, రసవంతమై, హంసధ్వని యగు వరమీయ నా జన్మ ధన్యము కదా.

❖❖❖❖❖




❖❖❖❖❖

**శ్రీ గాయత్రీ మాతాయై నమోనమః**




On the occasion of Jandhyala Pournami on 26th Aug, 2018 during Shravana Masam, Yagnopaveetham changing and Gayathri Mantra Japam program will be conducted. Prasadam will be distributed after the program.
Please register your interest at https://goo.gl/dKxZNw so that we can provide further information.

-- Sri Gayathri Sangam Australia
http://fb.me/gayathriammavaru
srigayathrisangham@gmail.com

❖❖❖❖❖




తెలుగు అసోసియేషన్ సిడ్నీ





# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Standard Time (AEST)

## AUGUST 2018

Sri Vilambi Ashadha Ba Chavithi to Sravana Ba Panchami

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **Festivals & Holidays**<br>24 - Varalakshmi Vratham<br>6 – Bank Holiday (NSW)<br>26 – Sravana Poornima | **5**<br>Ba Astami 15:46<br>Bharani 19:25<br>Va 5:6 to 6:42 | **12** Sravanam<br>Su Padyami 16:21<br>Aslesha 4:34<br>Va 15:17 to 16:43 | **19**<br>Su Astami 6:11<br>Anuradha 23:45<br>Va 2:13 to 3:56 | **•26**<br>Su Poornima 21:51<br>Dhanista 17:7<br>Varjyam Nil |
| **MON**<br>R - 7:30 to 9:30 | Sydney<br>Sun Rise Set<br>1 6:48 17:14<br>8 6:42 17:19<br>15 6:35 17:24<br>22 6:27 17:29<br>29 6:18 17:34 | **6**<br>Ba Navami 14:24<br>Kruthika 18:35<br>Va 7:0 to 8:32 | **13**<br>Su Vidiya 13:3<br>Makha 2:0<br>Pubba 23:42<br>Va 9:14 to 10:41 | **20**<br>Su Navami 7:39<br>Jyesta Full<br>Va 5:55 to 7:41 | **27**<br>Ba Padyami 23:43<br>Satabhisham 19:32<br>Va 1:2 to 2:48 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | Melbourne<br>Sun Rise Set<br>1 7:21 17:32<br>8 7:14 17:37<br>15 7:06 17:43<br>22 6:57 17:49<br>29 6:47 17:55 | **7**<br>Ba Dasami 12:19<br>Rohini 17:15<br>Va 9:41 to 11:12<br>Va 22:23 to 23:51 | **14**<br>Su Thadiya 10:14<br>Uttara 21:52<br>Va 6:21 to 7:49 | **21**<br>Su Dasami 9:43<br>Jyesta 2:11<br>Varjyam Nil | **28**<br>Ba Vidiya Full<br>P.Bhadra 21:42<br>Va 2:31 to 4:15 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **1**<br>Ba Chavithi 14:46<br>P.Bhadra 16:0<br>Varjyam Nil | **8**<br>Ba Ekadasi 9:37<br>Mrugasira 15:16<br>Va 22:49 to 0:15 | **15**<br>Su Chavithi 7:56<br>Hasta 20:46<br>Va 5:53 to 7:24 | **22**<br>Su Ekadasi 12:6<br>Moola 5:8<br>Va 3:20 to 5:8<br>Va 15:57 to 17:46 | **29**<br>Ba Vidiya 1:6<br>U.Bhadra 23:19<br>Va 7:57 to 9:39 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **2**<br>Ba Panchami 15:57<br>U.Bhadra 17:45<br>Va 2:18 to 4:1 | **9**<br>Ba Dwadasi 6:36<br>Arudra 12:51<br>Va 23:33 to 0:58 | **16**<br>Su Panchami 6:17<br>Chitra 20:18<br>Va 4:37 to 6:11 | **23**<br>Su Dwadasi 14:40<br>P.Ashadha 8:11<br>Va 17:13 to 19:1 | **30**<br>Ba Thadiya 2:4<br>Revathi Full<br>Va 11:55 to 13:35 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **3**<br>Ba Shasti 16:35<br>Revathi 18:55<br>Va 6:20 to 8:1 | **10**<br>Ba Triodasi 3:10<br>Ba Chaturdasi 23:33<br>Punarvasu 10:15<br>Va 17:18 to 18:42 | **17**<br>Su Shasti 5:28<br>Swathi 20:38<br>Va 1:59 to 3:36 | **24**<br>Su Triodasi 17:15<br>U.Ashadha 11:16<br>Va 15:47 to 17:36 | **31**<br>Ba Chavithi 2:36<br>Revathi 0:30<br>Va 21:11 to 22:50 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **4**<br>Ba Sapthami 16:30<br>Aswini 19:34<br>Va 15:27 to 17:6 | **•11**<br>Ba Amavasya 19:55<br>Pushyami 7:24<br>Va 18:42 to 20:6 | **18**<br>Su Sapthami 5:24<br>Visakha 21:54<br>Va 2:32 to 4:13 | **25**<br>Su Chaturdasi 19:40<br>Sravanam 14:22<br>Va 18:50 to 20:37 | |

vasudeva sutam devam kamsa chanura mardanam |
devaki paramanadam krisnam vande jagadgurum ||




# AVI

AUSTRALASIAN VAULTING INDUSTRIES

## SAFE DEPOSIT BOXES



## Largest & Most Secure Vault In Western Sydney

Affordable (from$22pm) - Complimentary Insurance ($10k free)
Eyelock Biometrics - Unlimited Access - 10 years Experience

VISIT US FOR A TOUR OF THE VAULT

H145, 28 Lexington Dr
BELLA VISTA

02 8326 7907

www.avivaults.com.au



Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD DOCTORS



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

# MELBOURNE PROPERTY PREVIEW

**FREE EVENT**

**IN PARRAMATTA**

**16 - 19 August • 10am to 7pm**

Parkroyal Hotel, 30 Phillip St, Parramatta

## PLUS: Melbourne Property Info Sessions



*Photo taken at a recently completed Central Equity housing estate.*

MELBOURNE WORLD'S MOST LIVEABLE CITY
7 YEARS RUNNING!
2011-2017

***"Discover how to buy, lease & manage a Melbourne property while living in NSW"***

- What is driving Melbourne's population growth and the impact on housing.
- Why buy in Melbourne vs other Australian cities.
- How to buy with just 10% initial deposit and fixed price contract.
- Learn about 'One-stop-shop' property management services.

Free 45 minute Presentations • 2 Sessions Daily • Bookings Essential

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

## PREVIEW Major New Melbourne Apartment Tower



*Artist Impression*

**FOCUS**
MELBOURNE APARTMENTS

from **$489,000*** (Off The Plan)

**Prime Southbank Location**

Walk to Crown Entertainment Complex, Royal Botanic Gardens, Arts Precinct, trains & trams, cafes, restaurants & more.

Extensive resident facilities and security features.

**Low Owners Corporation Fees (Strata Fees)**

**PLUS: New Release Melbourne House & Land from $435,000*** 

* Prices as at 27/7/2018, until sold.

**BOOK: ✆1800 445 520**

Multilingual staff available, many Indian languages spoken

**melbournepropertyshow.com**

**CENTRAL EQUITY** 30TH YEAR CELEBRATION

AWARD-WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*